Regd. No. H. 45 Estd: 1925.
GOLKONDA PATRIKA: HYDERABAD

సంపుటి: 8 సంచిక: 190
4 పేజీలు : వెల ఒక అణా
హైదరాబాద్: ఆదివారం
14—8—1955

తెలంగాణా జాతీయ దినపత్రిక

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమ రెడ్డి ఎం. ఏ;

14.8
102139

రాష్ట్రపతికి ప్రమాదం తప్పిన వైనం

బొంబాయి, ఆగస్టు 13

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ప్రయాణం చేస్తున్న జి. టి. ఎక్స్‌ప్రెస్ భోపాల్ వద్ద ప్రమాదానికి లోనయ్యేది. పరిస్థితిలో ఒక రైల్వే కావలివాని మెలకువ వలన తప్పిపోయిందని సెంట్రల్ రైల్వే వారు ప్రకటించారు.

భోపాల్ కు సమీపాన గల దద్ భాయ్ ఘాట్ సుఖనివాని యార్డు మధ్య ఆ 629/19-20 మైలురాయి వద్ద లైను తప్పి ఉన్నదని దానిని కాపు కనిపెట్టిన రైల్వే కావలివాడు తెలియజేశాడు. తక్షణమే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి గోవా విమోచనోద్యమానికి బెల్గాంలో సర్వసన్నాహాలు

శాంతి, అహింసలతో ప్రవేశించిన ప్రదేశమెల్ల విముక్తం చేయాలని గోవా విమోచనసంఘం నిర్ణయం

బెల్గాం, ఆగస్టు 13

ఆగస్టు 15న జరిగే సంఘ సత్యాగ్రహానికి యిక్కడ సర్వ సన్నాహాలు చేయబడుతున్నవి. సత్యాగ్రహులు వేలాదిగా వచ్చి చేరారు. వీరిని గోవా సరిహద్దుకు పంపించడం జరుగుచున్నది. గోవాను విముక్తం చేయాలనే పట్టుదల, ఉత్సాహం సత్యాగ్రహులలో ద్యోతకమవుతున్నది.

గోవా విమోచన సమరానికి సంఘ సత్యాగ్రహ కార్యక్రమాన్ని నేడు పూనా లోని అఖిలపక్ష గోవా విమోచనా సంఘం రూపొందించింది.

ఈ ఉపసంఘం నేడు తన ప్రధాన కార్యస్థానాన్ని ఇక్కడికి తరలించినది. సత్యాగ్రహులు గోవా సరిహద్దును దాటి లోపలికి వెళ్ళడంలో సాధ్యమైనంతగా గోవా భూభాగానికి శాంతియుత అహింసాత్మకపద్ధతులలో విమోచనం కల్గించాలని సంఘం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

సరిహద్దుకు సత్యాగ్రహులను తీసుకొనివెళ్ళే ప్రభుత్వ వాహనాలను నిలిపివేస్తూ చివరి క్షణంలో ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయంవలన కలిగిన యిబ్బందుల ఫలితంగా వీరికై రవాణామార్గాలలో వేచి నుండి సత్యాగ్రహులు గోవా సరిహద్దుకు పంపించాలని సంఘం నిర్ణయించినది. ఈ మార్పును నడవడానికి సత్యాగ్రహులలోని యువకులు ముందుకు వచ్చారు. ఆగస్టు 15 ఉదయానికి 3 వేల మంది సత్యాగ్రహులు సరిహద్దుకు చేరుకొనగలరని ఆశించబడుతున్నది. సత్యాగ్రహుల జట్లు యిప్పటి నుండే బెల్గాంనుండి బయలుదేరి సరిహద్దుకు వెళుతున్నారు.

దేశమంతటినుండి సుమారు 3000 మంది సత్యాగ్రహులు బెల్గాం వచ్చి చేరారు. ఆగస్టు 15న గోవాలోనికి వెళ్ళే సంఘ సత్యాగ్రహం యిక్కడి నుండే నిర్వహించబడుటంవలన మొత్తం గోవా విమోచనోద్యమ రంగభూమి బెల్గాం అయింది. ఇక్కడికివచ్చి చేరిన సత్యాగ్రహులలో శ్రీ వి. జి. చిటల, డా॥ లంకా సుందరం ఎం-పి, డా॥ జి. బి. కత్లా, కె. ఎం. జెధ, ఆర్. కె. ఖడీల్కర్ ప్రభృతులున్నారు.

పూనాలో సంరంభం

సుమారు 1100 మంది గోవావిమోచన సత్యాగ్రహులు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి యిక్కడికి వచ్చి సాయంత్రపు రైలులో గోవా సరిహద్దుకు బయలుదేరి వెళ్ళారు. వీరిలో బొంబాయి నగరం, మధ్య ప్రదేశ్, హైద్రాబాద్, రాజస్థాన్‌ల నుండి వచ్చిన జట్టులున్నవి. అందు మధ్య ప్రదేశ్ నుండివచ్చిన 200 మంది సత్యాగ్రహులలో వంకనబిడ్డల ఒకజట్టు హిళ ఉన్నది.

బొంబాయిలో

బొంబాయి నగరం నుండి గోవా సత్యాగ్రహంలో పాలొనడానికి బయలుదేరిన 110 మందికి ఘనమైనవీడ్కోలు యివ్వబడింది. వీరు పూనా మీదుగా గోవాసరిహద్దుకు వెళుతున్నారు.

ఈ సత్యాగ్రహుల జట్టునాయకుడైన పి-ఎస్-పి ప్రముఖుడు ప్రొ॥ కండా వలె మాట్లాడుచు సత్యాగ్రహం చేయడానికి 700కు పైగా ప్రజలు ముందుకు వచ్చారని, కానీ కేవలం 500కు ఎక్కువ మందిని తీసుకొనలేకపోయామనన్నారు. "గోవావిముక్తి సాధించబడేవరకూ ఈ సత్యాగ్రహులు పెడుతూనే వుంటారు" అని ఆయనన్నారు.

సత్యాగ్రహులలో రాష్ట్రప్రభుత్వ వాహనాలను ఉపయోగించరాదని రాష్ట్రప్రభుత్వంని పేర్కొనడం సర్వత్రా నిరసింపబడుతున్నది. ఈ యిబ్బందులకు వెనుదీయక ఉద్యమాన్ని కొనసాగించాలని నిర్వాహకులు కృషి చేస్తున్నారు. దాదర్ స్టేషన్‌లో ఇరువురు మహిళా సత్యాగ్రహులువచ్చి వీరితో కలిశారు.

సావంతవాడిలో

బెంగాల్‌కు చెందిన శ్రీ హేమంత కుమార్ బాసు నాయకత్వంతో సరిహద్దునుదాటి పోర్చుగీసు సరిహద్దులో ప్రవేశించిన 65 మంది సత్యాగ్రహుల్ని పోర్చుగల్ పోలీసులు అరెస్టుచేశారని ఇక్కడికి చేరిన సమాచారం తెలుపుతున్నది.

ఎనరచేయబడిన జాతీయ పతాకాలను తొలగించక నమీ పము లోగల పోలీసు స్టేషన్‌కు నిషేధింపబడినదిగా పోర్చుగీసు ప్రభుత్వం గోవా ప్రజలకు ఉత్తర్వు చేసినట్లు తెలుస్తున్నది.

హైద్రాబాదులో

అఖిలపక్ష గోవా విమోచన సంఘ సమావేశం ఆగస్టు 14 ఆదివారం ఉదయము 11 గంటలకు ఎం. ఎల్. ఏ. క్వార్టర్సు క్లబ్‌లో జరుగును. అప్పుడు రెండవజట్టు సత్యాగ్రహులను గోవా పంపించే విషయమై తేదీ, నాయకుల నిర్ణయం జరుగుతుంది.

హైద్రాబాదు నుండి సత్యాగ్రహము చేయడానికి బయలుదేరిన 52 మందికి ఉచిత భోజనం ఏర్పాటు చేసిన "మైసూర్ కేఫ్"కు తొలి సత్యాగ్రహ జట్టుకు వీడ్కోలిచ్చిన వారికి కన్వీనర్ శ్రీ టి. గోవిందసింగ్ కృతజ్ఞతలు తెలిపారు.

హైద్రాబాదు కార్పొరేషన్‌కు చెందిన మునిసిపల్ కౌన్సిలర్లు తమ నిధి (మొత్తం రు. 420) గోవా విమోచనసంఘం (హైద్రాబాదు) కు సమర్పించారు.

సికింద్రాబాదు ఇ.ఎం.ఇ. లో పనిచేసికొనుచున్న గోవావిమోచనోద్యమంలో పాల్గొనాలని బాంధవ్యం కలిగి బయల్దేరినందున వారిని అధికారులు కనిపెట్టివుంచారు.



గురువారంనాడు నాంపల్లి స్టేషన్‌నుండి పూనాకు బయలుదేరిన గోవా సత్యాగ్రహ యోధులకు హైదరాబాద్ ప్రజలు ఘనమైన వీడ్కోలు యిచ్చిన దృశ్యం.



గురువారంనాడు గోవా సత్యాగ్రహానికై పూనాకు బైలుదేరిన 82 మంది హైదరాబాద్ సత్యాగ్రహుల్ని తోడ్కొనిపోతున్న శాతవాహన జాతీయ పతాకాలంకృతమైన రైలుబండి.

విద్యార్థి అయిన రాష్ట్రాధిపతి

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఒక సోదర విశ్వవిద్యాలయ చాన్సలర్ తన విద్యార్థి అని ఢిల్లీ విశ్వవిద్యాలయం నేడు గర్వంగా చెప్పుకొనుచున్నది.

జమ్ము మరియు కాశ్మీర్ రాష్ట్ర సర్దార్ రియాసత్‌గా కాశ్మీర్ విశ్వవిద్యాలయానికి చాన్సలర్‌గానున్న యువరాజ్ కరణ్‌సింగ్ ఈ విశ్వవిద్యాలయంనుండి కృతార్థులైన వారికి పట్టప్రదానంచేసే అధికారం వుండి ఢిల్లీ విశ్వవిద్యాలయములో ఎం. ఏ. విద్యార్థిగా చేరారు.

27 ఏండ్లవయస్సుగలయువరాజ్ గ్వాయర్ హాలులో చదువుతూ 1957 ఏప్రిల్‌లో రాజకీయ శాస్త్రంలో ఎం ఏ. డిగ్రీ పరీక్షకు కూర్చుంటున్నారు. (యు-పి-ఐ)

ఉదయపూర్ పాలకుడు

మహారాణా భగవత్ సింగ్‌జీ గుర్తింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 13

ఉదయపూర్ పాలకుడుగా స్వర్గీయ మహారాణ భోపాల్‌సింగ్ స్థానంలో మహారాజాధిరాజ మహారాణ భగవత్ సింగ్‌జీ గుర్తించబడినారు.

ఈ విషయాన్ని హోంశాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎన్. దాతార్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు.

ప్రీవీపర్సుగా ఉదయపూర్ మహారాజుకు ఏటా రు. 10 లక్షలు యివ్వబడునని శ్రీ దాతార్ తెలిపారు.

గోవా సరిహద్దులో భారత సైన్యం లేదు

పోర్చుగల్ ఆరోపణల ఖండన

బొంబాయి, ఆగస్టు 13

పోర్చుగీసు స్థావరాల సరిహద్దులకు సమీపంలో ఎక్కడా భారత సైన్యాలు చేయబడలేదని అధికార వర్గాలలో చేసిన దర్యాప్తువలన తెలిసింది.

గోవాసరిహద్దుకు కొలది మైళ్ళలో భారతసైన్యం నిలుపబడినట్లు గోవా గవర్నర్ ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో తెలిపినట్లు చెప్పబడుతున్నది.

పోలీసులు మాత్రం మామూలు డ్యూటీలలో ఆయాప్రదేశాలకు పంపబడినారని ప్రభుత్వవర్గాల ద్వారా తెలుస్తున్నది.

గోవా సరిహద్దువద్ద భారతసైన్యం నిలుపబడిందనే పోర్చుగీసు దుష్ప్రచారము గోవా ప్రజలలో ఇండియాపట్ల విముఖ భావాన్ని పెంపొందించడానికే తోడ్పడింది.

పాంజిం, పాతగోవా, తదితర పట్టణాలలో ఒకవిధమయిన భయోత్పాతం తలెత్తింది. పోర్చుగీసు సైన్యము కూడ భయకంపితమయింది. ఫలితంగా ప్రస్తుతం గోవాలోనున్న పోర్చుగీసు దళాధిపతి గోవాలోపల పర్యటిస్తూ రక్షణపరిస్థితులను చూస్తున్నాడు.

గోవావెళ్ళే నౌక బహిష్కరణ

గోవాకు' మెయిల్‌ను తీసుకొని వెళ్ళుతున్నదని చెప్పబడే 'దుమ్రా' నౌకను ట్రాన్స్‌పోర్టు డాక్‌వర్కర్స్ యూనియన్‌వారు బహిష్కరించారు. ఈనౌక కరాచీ ద్వారా పర్షియా నుండి ఇక్కడికివచ్చింది.

ఖమ్మంలో కాంచన ఖని

ఖమ్మం, ఆగస్టు 13

నానులవంచలో ఒకరైతు తన పొలాన్ని దున్నుతుండగా బంగారు నాణెములతోపాటు కొంత బంగారం దొరికినట్లు తెలుస్తున్నది.

ఈ సమాచారం చేరగనే తాలూకా అధికారులు ఆ ప్రదేశానికి వెళ్ళి ఈ విషయమై దర్యాప్తు చేశారు. కాని సాక్ష్యులు వేరుపరిచిన ప్రకటనలు యివ్వడంవలన ఎట్టివివరాలూ తెలియరాలేదు.

ఈ బంగారు నాణెములు శ్రీరామచంద్రుని పరిపాలనా కాలంలోనివని నమ్మబడుతున్నది.

ప్రస్తుతం నానులవంచగల ప్రదేశం పురాతన కాలంలో మహానగరంగా వుండేదని నమ్మబడుతున్నది శ్రీరామచంద్రుని గౌరవార్థం ప్రతిఏటా జరిగే జాతరకు వేలాదిమంది ప్రజలువస్తారు.

పాట్నాలో తిరిగి పోలీసు కాల్పులు

ఇరువురి మృతి, 10 మందికి గాయాలు

పాట్నా, ఆగస్టు 13

నేడు పాట్నాలో ప్రజలపై తిరిగి పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు మరణించడం, 10 మంది గాయపడడం జరిగిందని తెలుస్తున్నది. గాయపడిన వారు ఆసుపత్రిలో చేర్చబడ్డారు.

పెద్ద జనసమూహం పంజాబ్ నేషనల్ బ్యాంక్‌పైబడి దోచుకొనబోగా కాల్పులు జరిగినట్లు తెలుస్తున్నది. జనసమూహాన్ని చెదరగొట్టడానికి ముందుగా పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు.

విద్యార్థులు ఊరేగింపులలో వచ్చి బి- ఎన్. కళాశాల ప్రాంతములో సమావేశంకాగా నేటి ఉదయం నుండి పరిస్థితి తిరిగి విషమించింది. అసాంఘికశక్తులు వీరితోచేరి దౌర్జన్య చర్యలకు పూనుకొన్నవి. విశ్వవిద్యాలయం, కళాశాలప్రాంతాలలోకు కట్టకట్టుకొని అదనపు సాయుధదళాలు నియమించినవి.

నిన్న విద్యార్థులపై జరిగిన పోలీసు కాల్పులు ఫలితంగా నగరమంతటా సంపూర్ణ హర్తాళ్ జరిగింది. షాపులన్ని మూసివేయబడినవి. రిక్షాలు, టాంగాలు వీధులలో కనిపించలేదు. పోలీసుకాల్పుల్ని నిరసిస్తూ అనేక సంస్థలు తీర్మానాలు చేసినవి. నిన్నటి కాల్పులలో ఒక్కడే చనిపోయినట్లు అధికారప్రకటన తెలియజేస్తున్నది. ఆసుపత్రిలో చేర్చబడిన 19 మంది విద్యార్థులు, 8 మంది పోలీసులు, 8మంది యితరులలో ఒక పోలీసు తో సహా 4 గురి పరిస్థితి ప్రమాదకరంగా ఉందని తెలుస్తున్నది.

అణుశక్తితో గడియారం

లండన్, ఆగస్టు 13

బ్రిటిష్ అణుశక్తి కమీషనర్లు తన పెట్టినట్లు డా॥ ఎల్. ఈనన్ "నేచర్" పత్రికకు వ్రాసిన లేఖలో పేర్కొన్నారు. తాను బ్రిటిష్ నేషనల్ అటమిక్ ఫిజిక్స్ లేబరేటరీ తన తన సహచరుడు జె. వి. ఎల్. పత్రికలకు తెలుపుతున్నట్లు యంత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. ఇది సూర్యుడు గడియారాలకంటె ఖచ్చితంగా పని చేస్తుందట.

'రాష్ట్రపతి నివాస్'

నేడే డా॥ ప్రసాద్ ప్రవేశం

హైద్రాబాదు, ఆగస్టు 13

ఆంధ్రరాజధానిలో తొలిసారిగా స్వాతంత్ర్య దినోత్సవములో పాల్గొనడానికై ఢిల్లీనుండి కర్నూలు రైలులో బయలుదేరిన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ రేపు ఉదయం యిక్కడికి వస్తున్నారు.

నికింద్రాబాదు స్టేషన్‌లో నేటి ఉదయం 6-40 గంటలకు రైలుదిగి డా॥ ప్రసాద్ అక్కడకు ఆరుమైళ్ళ దూరములోగల బొలారం రెసిడెన్సీకి వెళ్ళి 7-15 గంటలకు ఉత్తర దేశములో సిమ్లాలోని భవనంవలె దక్షిణదేశంలో తనకు అధికారికంగా ఏర్పాటు చేయబడిన "రాష్ట్రపతి నివాస్"కు ప్రవేశోత్సవంచేసి లాంఛనప్రాయముగా అందు ప్రవేశిస్తారు.

రాష్ట్రపతి నివాస్‌లో ఒకగంట సేపు గడపి డా॥ ప్రసాద్ కారులో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్ళి 8 32 గంటలకు కర్నూలువెళ్ళే రైలు అందుకొని అదేరోజు మధ్యాహ్నము ఆంధ్ర రాజధానిని చేరుతుంటారు.

రేపు రాత్రి 8-15 గంటలకు రాష్ట్రపతినివాస్ ప్రారంభోత్సవంపై ఆలిండియా రేడియో హైద్రాబాదు నిలయం ఒకనివేదికను ప్రసారం చేస్తుంది.

ఈ బొలారం రెసిడెన్సీ భవనం లోగడ హైద్రాబాదులోని బ్రిటిష్ రెసిడెంటునివానంగా వుండేది.

భోపాల్‌కు రాష్ట్రపతి రాక

ఢిల్లీనుండి గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో కర్నూలుకు బయలుదేరిన రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం భోపాల్‌కు 8 మైళ్ళ దూరములోగల భద్వాడస్టేషన్ రైలును నిలిపి వుంచడం వలన కొంతసేపు నిలిచిపోవలసి వచ్చింది. రైల్వేలైను సరిగా లేనందువలన 25 నిముషాలపాటు అక్కడ రైలునిలిపి వుంచబడింది. కేంద్రరైల్వేల మంత్రి లాల్ బహదూర్ శాస్త్రిగారు ఈ రైలులోనే భోపాల్ వచ్చారు.

నాగపూర్‌లో ఘనస్వాగతం

నేటిసుధ్యాహ్నం రాష్ట్రపతి ప్రయాణం చేస్తున్న జి- టి. ఎక్స్‌ప్రెస్ నాగపూర్ రాగానే స్టేషన్‌వద్ద ఘనస్వాగతం మిన్నంటింది. గవర్నర్ డా॥ పట్టాభి సీతారామయ్య, ముఖ్యమంత్రి శ్రీ కన్నమదేవర అధికార ప్రముఖులు హాజరైనవారిలో నున్నారు.

ఇండియా ఆఫీసు గ్రంథాలయం

తరలింపు ప్రశ్న పరిశీలనకు కమిటీ వేయాలని సూచన

న్యూఢిల్లీ, ఆగస్టు 13

కేంద్ర విద్యామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ లండన్‌లోని ఇండియా ఆఫీసు గ్రంథాలయ తరలింపు విషయమై ఇండియా, పాకిస్తాన్, బ్రిటన్‌లతోకూడిన ఒక కమిటీని నియమించవలసిందిగా లార్డు హారోకు సూచిస్తూ ఒక లేఖ వ్రాశారని నేడు లోకసభలో విద్యామంత్రి పార్లమెంటరీ కార్యదర్శి డా॥ ఎం-ఎం. దాస్‌కు తెలియజేశారు.

ఇంతకుముందు ఆయన గ్రంథాలయ భవిష్యత్తు విషయం చర్చలు జరుగుచున్నవని తెలిపారు.

బ్రిటిష్ వైఖరిలో మార్పు

కేంద్ర విద్యాశాఖామంత్రి నేడు ఢిల్లీపౌరుల కన గౌరవార్థం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుచు లండన్‌లోని ఇండియా ఆఫీసు గ్రంథాలయం విషయమై నేటి బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి 1947 లో దేశవిభజనానాటి కాలాన్ని మార్చివేసినట్లు బ్రిటిష్ వారి వైఖరికి పూర్తిగా విరుద్ధమని అన్నారు.

1947లోని వైఖరి ప్రకారం భారత ప్రభుత్వం ఆ గ్రంథాలయాన్ని లండన్‌నుండి తరలించగోరితే బ్రిటిష్ ప్రభుత్వం అవరోధాన్ని కలిగించేది కాదు. ఈ విషయం భారత గవర్నర్ జనరల్‌కు బ్రిటిష్ విదేశాంగ మంత్రికి మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ద్వారా వెల్లడి అయ్యింది.

తపాలా బిళ్ళల బ్యూరోలు

హైద్రాబాద్, ఆంధ్ర రాజస్థాన్‌లలో నెలకొల్పు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

తంతి తపాలాశాఖ వారిచే హైద్రాబాద్, ఆంధ్ర, రాజస్థాన్‌లలో మూడు తపాలాబిళ్ళల సేకరణ పరిశోధనా బ్యూరోలు నెలకొల్పబడును. ఆయా రాష్ట్రాల రాజధానులైన హైద్రాబాద్, కర్నూలు, జైపూర్‌లవద్ద గల ప్రధాన తపాలా కార్యాలయాలలో యివి నెలకొల్పబడును. ఆగస్టు 15 నుండి ఈ క్రొత్త బ్యూరోలు పని ప్రారంభిస్తాయి. నేటికో దేశంలో యిట్టి బ్యూరోల సంఖ్య 13 కు పెరుగుతుంది.

తపాలా బిళ్ళల బ్యూరోలు

హైద్రాబాద్, ఆంధ్ర రాజస్థాన్‌లలో నెలకొల్పు నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 13

తంతి తపాలాశాఖ వారిచే హైద్రాబాద్, ఆంధ్ర, రాజస్థాన్‌లలో మూడు తపాలాబిళ్ళల సేకరణ పరిశోధనా బ్యూరోలు నెలకొల్పబడును. ఆయా రాష్ట్రాల రాజధానులైన హైద్రాబాద్, కర్నూలు, జైపూర్‌లవద్ద గల ప్రధాన తపాలా కార్యాలయాలలో యివి నెలకొల్పబడును. ఆగస్టు 15 నుండి ఈ క్రొత్త బ్యూరోలు పని ప్రారంభిస్తాయి. నేటికో దేశంలో యిట్టి బ్యూరోల సంఖ్య 13 కు పెరుగుతుంది.

అవామీలీగ్ సమావేశం

సుహ్రవర్దీ చర్యకు పూర్వ ప్రకటన

కరాచీ, ఆగస్టు 13

అవామీలీగ్ కార్యవర్గం తనమూడు రోజుల సమావేశాన్ని గత రాత్రితో సమాప్తం చేసింది. కమిటీ మంత్రివర్గం నుండి ఉపసంహరించుకొన్న శ్రీ హెచ్. ఎస్. సుహ్రవర్దీ చైర్యానికి అభినందిస్తూ ఒక తీర్మానం చేసింది. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ సమస్య కాన్స్టిట్యూయంటు అసెంబ్లీ ముందుకు వచ్చినప్పుడు అవసరమయిన కొన్ని చర్యలు తీసుకోవడానికి ఆయనకు పూర్తి అధికారమిచ్చింది.

సింధ్ పరిపాలనా పరిస్థితిపై ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేసింది.

అవామీలీగ్‌కు జిన్నా అవామీలీగ్ అనాక కేవలం అవామీలీగ్‌అనే వ్యవహరించడానికి కార్యవర్గం నిర్ణయించినది.

బెంగాల్ వరద బాధితులకు సహాయం చేయడానికి ఒక కమిటీ నియమించబడింది.

'బాలసంఘం' బస్తీ కాంగ్రెస్ కమిటీ

(అబ్దుల్లా రసూల్ శంకర్ బాగ్) అధ్యక్షుడు శ్రీ పోకర్ మల్ గుప్తాగారి అధ్యక్షతన తోలీ ఖాన్ 'బాలా వచనాలయం' నందు మరు 15న ఆగస్టు సాయం 6-30 గంటలకు శ్రీ శంకరదేవ్ (ఉపమంత్రి) పతాకావిష్కరణము జరిపెదరు. ఇందు కొందరు బస్తీ ప్రముఖులు శ్రీ కొంగారాం, శ్రీ అర్జున్‌కుమార్, శ్రీ దిగంబర్ రావు లాట్‌కర్, మిస్. నర్సింగ్ అన్యాంగారు ప్రసంగించెదరు. సాయంత్రము 8 గంటకు భజనలు, ప్రార్థనలు జరుగును.

ఇండియాలో పని చేయడం ఒక అదృష్టం

అమెరికన్ ఇంజనీరు అభిప్రాయం

వాషింగ్టన్, ఆగస్టు 12

జాన్ రాబిన్సన్ అనే అమెరికన్ ఇంజనీరు ఒకాయన వేనవి సెలవలకు గాను అమెరికాకు తిరిగి వచ్చాడు. ఇది కేవలం సెలవు మాత్రమేనని ఆయన వక్కాణించారు.

ఆయన ఇలా అన్నారు: "నేను చేస్తున్న పనివల్ల నాకు ఎంత గాఢమైన విశ్వాసముందంటే, నేను ఇండియాకు తిరిగి వెళ్ళడానికి కేవలం ఇష్టపడడమే కాదు, ఇంకా అంతకంటే ఎక్కువగా కూడా వాంఛిస్తున్నాను. ఇండియాలో పనిచేయడం ఒక సవాల్ మాత్రమే కాదు; ఒక అదృష్టం కూడాను."

అంతర్జాతీయ సహకార నిర్వహణ శాఖవారు ఇండియాలో వ్యవసాయానికిగాను నీటి వనరులు కల్పించడానికై సంయుక్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన అజమాయిషీ చేస్తున్నారు: బంజాలు, పెప్సూ, ఉత్తర ప్రదేశ్, బీహారు రాష్ట్రాలలో 3,000 గొట్టపు బావులు నిర్వహించడానికిగాను ఏర్పాటు చేయబడిన కార్యక్రమమిది. తనకు దొరుకే అమూల్యమైన కాలాన్ని నద్వినియోగం చేసుకొనడానికి అక్కడ ఆయనకు కావలసినంత వీలు లభిస్తున్నది.

ఇండియా పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఆహారోత్పత్తి పెంపొందించడానికిగాను కోట్లకొద్దీ ఈ గొట్టపు బావుల ప్రత్యేకం పథకం విషయంలో భారతీయులు అత్యంత శ్రద్ధాసక్తులతో తీవ్రంగా కృషిచేస్తున్నట్లు వారితో పాటు పొలాలలో పనిచేసి రాత్రిసమయాలలో కనిపెట్టారు.

అవామీలీగ్ సమావేశం

సుహ్రవర్దీ చర్యకు పూర్వ ప్రకటన

కరాచీ, ఆగస్టు 13

అవామీలీగ్ కార్యవర్గం తనమూడు రోజుల సమావేశాన్ని గత రాత్రితో సమాప్తం చేసింది. కమిటీ మంత్రివర్గం నుండి ఉపసంహరించుకొన్న శ్రీ హెచ్. ఎస్. సుహ్రవర్దీ చైర్యానికి అభినందిస్తూ ఒక తీర్మానం చేసింది. పశ్చిమ పాకిస్తాన్ ఏకీకరణ సమస్య కాన్స్టిట్యూయంటు అసెంబ్లీ ముందుకు వచ్చినప్పుడు అవసరమయిన కొన్ని చర్యలు తీసుకోవడానికి ఆయనకు పూర్తి అధికారమిచ్చింది.

సింధ్ పరిపాలనా పరిస్థితిపై ఆందోళనను వెలిబుచ్చుతూ ఒక తీర్మానం చేసింది.

అవామీలీగ్‌కు జిన్నా అవామీలీగ్ అనాక కేవలం అవామీలీగ్‌అనే వ్యవహరించడానికి కార్యవర్గం నిర్ణయించినది.

బెంగాల్ వరద బాధితులకు సహాయం చేయడానికి ఒక కమిటీ నియమించబడింది.

నూతన బెంగుళూరు డిజైన్ చీరలు.

for Quality Fabrics Shop at 'SAREES' A SPECIALITY
VIJAY SALES Emporium
1st FLOOR - KADURE KHAN BLDG. - SULTAN BAZAR - HYDERABAD. DN.

ముస్లింలీగ్

అధ్యక్ష పదవి

మహ్మదలీ రాజీనామా

యిస్తారట

కరాచి, ఆగస్టు 12

ప్రధానమంత్రియిూట మాజీప్రధాని శ్రీమహ్మదలీ అధ్యక్షతలో నిన్ననూతనేశమైన ముస్లింలీగ్ కౌన్సిల్ సెప్టెంబరు 24 న కార్యవర్గ నమావేశాన్ని జరుపనిర్ణయించింది.

మహ్మదలీ అధ్యక్షపదవికి రాజీనామాయిస్తారని, కౌన్సిల్ నూతన అధ్యక్షుడు ఎన్నకోబడుతాడని అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది. నూతన ప్రధాని అధ్యక్షపదవికి అభ్యర్థిగా నిలబడుతాడో లేదో యింకనూ తెలియలేదు.

దక్షిణ భారతములో ప్రఖ్యాతి గన్న షోరూం

కంటి అద్దములు తయారు చేయుటలో కంటి పరీక్షా నిపుణతలో

జనతా ఆప్టీషియన్స్

ఇచట స్వంతము డాక్టర్ లుఖ్మాన్‌గారే కంటి పరీక్ష చేయుదురు. దీని ప్రారంభోత్సవము 1954 మే మొదటి తేదీన గౌరవనీయ, హయిద్రాబాదు రాష్ట్ర ఆరోగ్య మంత్రి గారిచేత కావింపబడెను. దేశపు ఒకేఒక ఈ షోరూంలో ఏలాటి నందడి లేక ప్రశాంత ప్రదేశములో గొప్పపురుషులు మహిళలు తమ నేత్ర పరీక్ష చేయించుకొనవచ్చును. ఇతర డాక్టర్లచే కంటి పరీక్ష చేయబడినవారు కూడ వారి అభిప్రాయానుసారము ఇతర కంటి అద్దములు చేయు వారి ధరకన్న తచ్చుధరలో సిద్ధపరచి ఇవ్వగలము.

పేద మరియు విద్యార్థి, విద్యార్థినులు, ఉపాధ్యాయులలో తగినట్టుగా కన్సెషన్ ఇవ్వబడును.

నిజమైన అడ్రసు జ్ఞాపకము ఉంచుకొనుడు.

మేనేజరు షోరూం

జనతా ఆప్టీషియన్స్

ఆబిడ్ రోడ్డు నుండి మోజంజాహి మార్కెటుకు పోవు రోడ్డు నిజాంషాహిరోడ్డు సమీపము మురళీధర్ బాగ్ ప్రక్కన న్యూ వసంత్‌విహార్ లాడ్జ్ యెదుట.

మా షోరూంలో ప్రవేశించునపుడు బోర్డుపై డా॥ లుఖ్మాన్ గారి పేరు తప్పక చూడండి. ఎందుకన మా ప్రఖ్యాతి ద్వారా లాభపడుటకు ఈ చుట్టు ప్రాంతాలు కంటి అద్దములు చేయు వారు క్రొత్తగా చేరినారు.

ఫోన్ నెం. 5277.

హైద్రాబాద్-(ద)

ELEPHANT

వేనుగు మార్కు

బూట్ పాలిష్

ఇనాటర్ ప్రూఫ్ బూట్లకు, చెప్పులకు మరియు ఇతర పాదరక్షలకు వాడిన ఎక్కువకాలము మన్నుకొనుటకు సబ్‌సిడరీ ఇండస్ట్రీస్ కం॥ (ఇండియా) లిమిటెడ్.

సెంచరీ మిల్స్, ఎదుట.

బొంబాయి 3-3

ఫోన్ నెం: 60605.

సూర్యోదయము ౫॥ సూర్యాస్తమయము ౬॥ విశాఖా ఉ॥ 9 52 తుదకు ఉ. 5-2 అర్ధరాత్రి 4-22 మ. వ. 1-51 మొ; 3 21 వరకు.

మర్మం

వేదమునుంచి గాంధీ వరకుగల ఉపదేశ భాగమంతా అధ్యయనం చేసితిని. వస్త్రగాలితం చేసి, సారమును గ్రహించితిని. ఆ మీదట మన దేశము ప్రపంచానికి సేవ్వగల సంగతి ఒకటి వున్నదని తెలిసింది. అదియే త్యాగ మహిమ.

—వినోబా

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 4280

1955 ఆగస్టు 14 ఆదివారము

కాంగ్రెసులో క్రమశిక్షణ

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు కాంగ్రెసుపార్టీ హస్తగతము కాగానే కాంగ్రెసుపార్టీలో క్రమశిక్షణ సన్నగిల్లుట ప్రారంభమైంది. దీనికి ప్రధానమైన కారణం అధికారమే. అధికారం వల్ల మనిషియొక్క సహజ గుణాలలో మార్పు తరచుగా వస్తూయుంటుంది. గొప్ప అధికారంవస్తే ఆ మార్పు కూడ గొప్పగానే వచ్చుట కద్దు.

హైద్రాబాద్ స్టేటుకాంగ్రెసులో పోలీసుచర్య అనంతరము మిన్నుముట్టిన అభిప్రాయ భేదాలు సర్దార్ పటేల్ ఉక్కుహస్త ప్రయోగమువల్ల కొంత వరకు సమన్వయమైపోయి హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ యేర్పడియుండెను. కాని తిరిగి ఆ విభేదాలు పెరిగినవి. అగ్రనాయకుల పేరు చెప్పుకొని కొంటెపనులుచేసే కొందరి కుచేష్టలవల్ల యీ విభేదాలు కొంతవరకు పెరిగియుండెనని చెప్పవచ్చును. వీని ఫలితముగా గ్రూపుభావాలేర్పడి సంస్థను కలవరపెట్టుచుండెను. ఒకే సంవత్సరములో ముగ్గురు అధ్యక్షులు మారుట దీని ఫలితమేనని వేరుగాచెప్ప నవసరములేదు.

ప్రదేశ్ కాంగ్రెసుఎన్నికలు పూర్తిగాగానే విభేదాలన్నియు సమసిపోయి, మంచి వాతావరణమేర్పడునని భావించియుంటిమి. కాని అధికారంలో నున్నవారి వింతచర్యలు, యీ సందర్భంలోయేర్పడిన విపరీతపు పొత్తులు పరిస్థితిని దినదినం చెడగొట్టే ప్రయత్నములోనే యున్నట్లు వారి అనేక చర్యలు స్పష్టపరుస్తున్నవి. నశించిపోతున్న వలుకుబడిని వదలిపోతున్న స్థానాలను కాపాడుకొనుటకై జరిగే ప్రయత్నాల ప్రస్తావన అటుంచి, నాయకులనిపించుకొనెడివారు యే విధముగా క్రమశిక్షణను అంతరింపజేస్తున్నారో చూడవలసియున్నది.

కాంగ్రెసు ప్రజాస్వామ్య సూత్రాలపై ఆధారపడియున్న సంస్థ. ప్రజాస్వామ్య పద్ధతిపై యెన్నికలు జరిగిన విమ్మట అల్పసంఖ్యాకులుగానున్నవారు మెజారిటీ బలాన్ని గుర్తించి క్రమశిక్షణకు బద్ధులై యుండుట అవసరం. కాని హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్‌లో యీ విషయం కానరచ్చుటలేదు. ప్రదేశ్ కాంగ్రెసు గత ఎన్నికలలో ఓటమి పొందిన వర్గం అవలంబిస్తున్న విధానం ప్రజాస్వామ్య సూత్రాల కొత్త మాత్రం అనుగుణ్యంగా లేదు. కాంగ్రెసులో గ్రూపులుండరాదని కేంద్ర కాంగ్రెసు నాయకులు పదే పదే చెప్పెదరు. అయితే హైద్రాబాద్‌లో నొక గ్రూపుగా యేర్పడి యెన్నుకోబడిన అధ్యక్షుని వ్యతిరేకంగా రాత్రింబవళ్ళు కుట్రలుసలిపేవారి విషయము ఏల పట్టించుకొనుటలేదో తెలియవచ్చుటలేదు. దీనివల్ల క్రమశిక్షణ అనునది సర్దార్ పటేల్ తోటే అంతరించినదా? అనే అనుమానాలు కలుగక మానవు.

కొంతమంది జిల్లా మరియు తాలూకా కాంగ్రెసు నాయకులు నూతనంగా యెన్నుకోబడిన వారికి ఛార్జీ యిచ్చుటకు నిరాకరించిరి వారట్లు చేయవలసిందని హైద్రాబాద్ నుండి తాకీదులిచ్చేవారున్నారు. కాంగ్రెసు పేరుమీద కొందరు పెద్దమనుష్యులు (ఇందులో కొందరు మంత్రులుకూడా చేరియున్నట్లు వదంతి) లక్షల రూపాయలవిరాళాలు ప్రోగుచేసి ప్రదేశ్ కాంగ్రెసు వ్యతిరేకోద్యమాలకై వినియోగిస్తున్నారు. ఇది క్రమశిక్షణకు లోబడి యుండువారు చేసే పనిగాదు. కేంద్ర కాంగ్రెసు వారీ విషయంలో వెంటనే జోక్యం కల్పించుకొనుట అవసరం.

వరంగల్ జిల్లా ఆజంజాహీ మిల్లు కార్మికులసంఘ యెన్నికలలో కొందరు కాంగ్రెసు వాదులు అవలంబించిన విధానము క్రమశిక్షణకు మిక్కిలి భంగకరంగా వుంది. ఏ.ఐ.సి.సి. నర్కుయ్యలర్లను, పి. సి. సి. ఆదేశాన్ని పాటించకుండా వ్యవహరించుట సహించరాని విషయము. అట్లు వ్యవహరించిన వారిపై క్రమశిక్షణ చర్య గైకొనుట అత్యవసరం. ఇంటర్ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీచేసిన వ్యక్తిని తొలగించుటేగాక అతనితో సహకరించినవారందరిపై చర్య గైకొనుట అవసరం. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు సరియైన చర్య గైకొన్నారు, సత్వరమే ఒక విచారణాసంఘాన్ని నియమించి యితరుల ప్రవర్తనను గురించి విచారించి తగుచర్య గైకొంటే తప్ప క్రమశిక్షణ పూర్తిగా అంతరించిపోయి కాంగ్రెసుపనిచేయుట దుస్సాధ్యము కాగలదు. ప్రదేశ్ ఆదేశాలను జిల్లాలు పాటించవు, జిల్లాల ఆదేశాలను తాలూకాలు, గ్రామాలు పాటించనియెడల కాంగ్రెస్ పార్టీ నిర్వహణ సాధ్యపడదు. క్రమశిక్షణ చర్య గైకొనుటవల్ల పార్టీబలం క్షీణించిపోవునని అభిప్రాయపడుట పొరపాటు. క్రమశిక్షణకు లోబడి యుండు కొద్దిమంది కార్యకర్తలే పార్టీ బలాన్ని అధికం చేయగలరు.

ఇండోనేషియా నూతన ప్రభుత్వం

బుర్హానుద్దీన్ నాయకత్వాన ప్రమాణ స్వీకారం

జాకార్తా, ఆగస్టు 12

బుర్హానుద్దీన్ హరహ నాయకత్వము క్రింద నూతన్ఘ ఇండోనేషియా మంత్రివర్గ ఉపాధ్యక్షుడు మహ్మద్ హట్టాదే నేడు పదవీ స్వీకారం చేయించబడింది.

నేడు దేశంలోని పరిస్థితి,అంతర్జాతీయ పరిస్థితి విషమించినందున ఏర్పడిన పరిస్థితిని ఎదుర్కోవడానికి నూతన ప్రభుత్వం అయత్నం కావాలని హట్టా హెచ్చరించారు. ఇబ్బందులన్ని ధైర్యంతో ఎదుర్కోవాలని హట్టా నూతన మంత్రివర్గాన్ని కోరారు.

ఈ లోగా మంత్రివర్గంలో ప్రాతినిధ్యంలేని నేషనలిస్టు పార్టీ ఒక ప్రకటనను చేస్తూ దేశాన్ని ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలన్నిటినీ ఎదుర్కొగల సామర్థ్యం నూతన మంత్రివర్గానికి కలదా? అనే సందేహం తెలిపినట్టి నది.

బొంబాయిపి.ఎస్.పి. వాదులు

ఆగస్టు 15 న కాంగ్రెసులో చేర నిర్ణయం

బొంబాయి, ఆగస్టు 12

గత మాసంలో ప్రజా సోషలిస్టు పార్టీకి రాజీనామాయిచ్చినబొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ కౌన్సిలరు ఐదుగురు సభ్యులు ఆగస్టు 15 న కాంగ్రెస్ పార్టీలో చేరుతారని నేడిక్కడ తెలియవచ్చింది.

వారి పేర్లు ఎస్. డి. వఫేరియా, డా॥ ఫెరాండస్, కె. ఎస్. ధారియా పి.జి. ఖేర్, ఎస్. నికాందర్ ఆదం అడిల్.

ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్

హైద్రాబాద్, ఆగస్టు 12

ఇండియన్ కాన్ఫరెన్సు ఆఫ్ సోషల్ వర్క్ 8 వ వార్షిక సమావేశం డిసెంబరు 27 నుండి 31 వరకు బెంగళూరులో జరుగును.

గ్రామీణ ప్రాంతాలలో సంక్షేమ ప్రాజెక్టులు సాంఘిక సంక్షేమములో వ్రస్తుత సమస్యలు, కొండజాతి కదితర వెనుకబడిన తరగతుల సంక్షేమం మానసికారోగ్యం మున్నగు సమస్యలు చర్చించబడుతాయి.

సోవియట్ సైనికదళ తగ్గింపు

అంతర్జాతీయఉద్రిక్తతను తగ్గించడానికి నిర్ణయం

మాస్కో, ఆగస్టు 13

ప్రపంచశాంతికి మరింత దోహదం చేయడానికి, ఉద్రిక్తతను తగ్గించడానికిగాను సోవియట్ రష్యా తన సాయుధ సైన్యంలో 640,000 గురిని "తగ్గించడానికి నిర్ణయించినట్లు టాస్" నేడు ప్రకటించినది.

సైన్యంనుండి తొలగించబడినవారికి పరిశ్రమలు, వ్యవసాయ ప్రాజెక్టులలో పని కల్పించబడునని ఆ ప్రకటన పేర్కొన్నది.

"జెనీవా సమావేశ ఫలితాలు తదితర సంఘటనలు అంతర్జాతీయ సంబంధాలలో కొంత ఉద్రిక్తత తగ్గినట్లు తెలియజేస్తున్నవి.ఇంకనూ ఉద్రిక్తతను తగ్గించి దేశాలమధ్య విశ్వాసాన్ని పెంపొందించే ఆశయంతో సోవియట్ ప్రభుత్వం తన సాయుధ సైన్యంలో 1955 డిసెంబరు 15లోగా 640,000 గురిని తగ్గించడానికినిర్ణయించబడింది" అని ఆ ప్రకటన పేర్కొన్నది.

పాక్ రూపాయి విలువ తగ్గింపు ఫలితం

ఇండియా - పాక్ వ్యాపారాన్ని పెంపొందించునని ఆర్థికమంత్రి శ్రీదేశ్‌ముఖ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 13

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సి. డి. దేశ్‌ముఖ్ నేడు లోక్ సభలో ఒక అల్ప అవధి ప్రశ్నకు జవాబిస్తూ పాకిస్తాన్ రూపాయి విలువను తగ్గించివఫలితంగా బ్లాక్‌మార్కెట్ నిరోధించబడినందున ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వ్యాపారం అభివృద్ధిచెందునని ఆశించబడుతుందన్నారు-

శ్రీ దేశ్‌ముఖ్ పాక్ రూపాయి మారకం విలువను తగ్గించినందువలన ఇండియా ఎగుమతి, వ్యాపారం, ఆర్థికపరిస్థితిపై కిగింది మార్పు కలిగించునని అన్నారు: (1) విదేశీ మార్కెట్లలో ఇండియా, పాకిస్తాన్ కూడపోటీ దేస్తున్నజనము, వస్తువులను వస్తువుల విషయంలో పాకిస్తాన్‌నుండి పోటీ తగ్గించి ఎక్కువగును- (2) పాకిస్తాన్ నుండి ఇండియాకు దిగుమతి చేసుకొనే వస్తువులు ఇండియా దిగుమతిదారులు వినియోగదారులకు చౌకయగును- (3) ఇండియా నుండి పాకిస్తాన్ దిగుమతి చేసుకొనే వస్తువులు పాకిస్తాన్‌లోని వినియోగదారులు, దిగుమతిదారులకు మరింత అదనపు ధరలో నుండును-

పాకిస్తాన్‌లో ధరలు హెచ్చించడం, ధరల కంట్రోలు, పాక్ ఎగుమతి సుంకాల హెచ్చింపువలన ఈ పరిస్థితులు మారవచ్చును-

విడిచిపోవలసివస్తే సర్వనాశనం

పోర్చుగల్ సంకల్పించినట్లు ప్రకటన

డామన్ నరిహద్దు, ఆగస్టు 12

బొంబాయి రాష్ట్రంలోని సూరత్ జిల్లాలోగల పోర్చుగీసుస్థావరం డామన్ అధికారులు తాము ఆప్రదేశాన్ని విడువాల్సిన పరిస్థితివస్తే దాన్ని పూర్తిగా ధ్వంసంచేసిపోతామని ప్రకటించారు. ఆగస్టు 15 న సత్యాగ్రహం చేయడానికి వచ్చేవారికి ప్రజలు సహకరించకుండా వుండడానికి యిది బెదిరింపుగా భావించబడుతున్నది.

ప్రజలకు ఈవిషయాన్ని ప్రదర్శించడానికి గాను ప్రభుత్వ భవనాలపై బాంబులు,మారణాయుధాలు ప్రతిష్ఠించారు. ఇవి చూసి భయకంపితులైనవారు, మోతిదామన్ ప్రజలు ఇండియాకు వలసపోవాలని చూస్తున్నారు.

కర్ఫ్యూ కంటులలో రోడ్లపైఉన్నవారిని కాల్చివేస్తామని పోర్చుగీసుఅధికారులు హెచ్చరిక చేశారు. ఆగస్టు 15 వ తేదీన సత్యాగ్రహుల రాకవలన ఏర్పడే పరిస్థితిని ఎదుర్కోవడానికి అధికారులు తమ మిలటరీ బలాన్ని ఎక్కువచేస్తున్నారు

ఉపసంఘ నివేదికకు అకడమిక్ కౌన్సిల్ ఆమోదం

1956 నుండి ప్రీ యూనివర్సిటీ, 57 నుండి మూడేండ్ల డిగ్రీ కోర్సులు

హయిద్రాబాద్, ఆగస్టు 13

ఉస్మానియా విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ నేడు అట్టుకళాశాలభవనంలోని గ్రంథాలయహాలులో వైస్-చాన్సలర్ డా॥ సూరిభగవంతంగారి అధ్యక్షతలో సమావేశమై ప్రీ ప్రొఫెసర్, ప్రీ యూనివర్సిటీ మరియు మూడేళ్ళ డిగ్రీకోర్సుల స్థాపనపై ఉప సంఘం సమర్పించిన నివేదికను ఆమోదించినది.

దీనిప్రకారం 1956 జూన్‌లో ప్రీ యూనివర్సిటీ (విశ్వవిద్యాలయ పూర్వము) కోర్సు 1957 జూన్‌లో మూడేళ్ళ డిగ్రీకోర్సు ప్రారంభమగును.

అయితే కేంద్రరాష్ట్ర ప్రభుత్వం అందజేయబడినట్లు రు. 75 నుండి 100 లక్షలవరకు డబ్బును మంజూరు చేస్తేనే ఈ మార్పులు జరుగునని డా॥ భగవంతం స్పష్టంచేశారు.

ప్రీ యూనివర్సిటీ, ప్రీ ప్రొఫెషనల్ మరియు మూడేళ్ళ డిగ్రీకోర్సుల పాఠ్య ప్రణాళికను ఫాకల్టీలు రూపొందించినతరువాత 1956 ఫిబ్రవరిలో కౌన్సిల్ ముందుపెట్టాలని అకడమిక్ కౌన్సిల్ నిర్ణయించింది. ఈలోగా నూతనవ్యవస్థయొక్క ఆర్థిక అంచనాలను తయారుచేసి ఆగస్టు చివరివారములోగా వైస్‌చాన్సలర్‌కు పంపించాలని నిర్ణయించబడింది.

వైస్‌చాన్సలర్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ మూడేళ్ళ డిగ్రీ కోర్సును విశ్వవిద్యాలయ విద్యాకమీషన, సెకండరీ విద్యాకమీషన్ దక్షిణ భారత దేశంలోని వైస్ - ఛాన్సలర్ల సమావేశం ఆమోదించినట్లు తెలియజేశారు. కేవలం మార్పుదమే గాక విద్యార్థులు పెంపొందించాలని వారు కోరుతున్నారు.

హైద్రాబాద్‌లో సంయుక్తచర్చల ఫలితంగా ఒక విధమైన అంగీకారం కుదిరినదని ఫలితంగా 6 నుండి 14 సంవత్సరాల వరకు వయస్సుగల పేదిక్ లేక మిడిల్ స్కూల్‌లో పిల్లలకు 8 సంవత్సరాలు విద్యనిర్బంధం చేయబడునని, తరువాత 14 - 17 వయస్సుగల హయ్యర్ సెకండరీ విద్యాభ్యాసంలోని విద్యార్థులు, మూడేళ్ళ డిగ్రీ కోర్సులు చదివే వారికి కూడ నిర్బంధ విద్య ప్రవేశపెట్టబడుతుంది. ఈ నూతన విధానాలు కేంద్ర రాష్ట్రంలోని 25 శాతం పాఠశాలలో యిప్పటికే 8 వ తరగతి తెరవబడింది.

ఈ మార్పువలన వచ్చే 5 సంవత్సరాలలో రు. 75 నుండి 100 లక్షలు ఖర్చవుతుందని ఆయనన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలసి ఈ మొత్తాన్ని సర్దవలసి వుంది. ఈ డబ్బు లభించనిదే కొత్త ప్రయోగం ప్రారంభించడం సాధ్యం కాదు. ఇది చాల పెద్ద మార్పని ఆయన అంగీకరించారు. కాని ఏమీఅసాధ్యంకాదు. ఇది విఫలమైతే తిరిగినవరించవచ్చును. 1956 లో దానిని ప్రవేశపెట్టడానికి తాము సిద్ధంగా వున్నామని ఆయన అన్నారు.

పబ్లిక్‌రుగ్వ్యవస్థ కార్మికశాఖలమంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే మాట్లాడుచు బోధనా స్థానాని హెచ్చించాలని కోరారు. శ్రీ జి. ఎస్. ఫట్టేజాతీయ భాష హిందీని నిర్బంధం చేయాలని, ప్రాంతీయ భాషలు విశ్వవిద్యాలయ దశలో అనవసరమని వాదించారు. కన్వీనర్ డా॥ సుబ్బారావు విశ్వవిద్యాలయదశలో బోధనా భాష అయినఇంగ్లీషుకు ప్రాధాన్యతయివ్వబడిందన్నారు.

ఇంతకుముందు కౌన్సిల్ సభ్యుడైన స్వర్గీయ ఉరుపుటూరి వెంకటాచార్యుల వారి అస్తమయానికి సమావేశంసంతాపాన్ని ప్రకటించినది.

(యు.పి. ఐ)

వరంగల్ కాంగ్రెస్‌వాదుల పై క్రమశిక్షణ చర్య

చెడు పరిణామాలకు దారితీయునని శ్రీ హయగ్రీవాచారి ప్రకటన

వరంగల్, ఆగస్టు 13

వరంగల్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. హయగ్రీవాచారి ఒక ప్రకటనను చేస్తూ వరంగల్ కాంగ్రెసు ప్రముఖులపై ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావు గారు తీసుకొన్న క్రమశిక్షణ చర్య చెడు పరిణామాలకు దారితీయవచ్చునని పేర్కొన్నారు.

మరి అనుసరు ప్రముఖ కాంగ్రెసు వాదులతో బాటు శ్రీ హయగ్రీవాచారికి కూడ క్రమశిక్షణచర్య ఎందుకు తీసుకొనరాదో వివరిస్తూ సంజాయిషీ యివ్వాల్సిందిగా పి-సి-సి అధ్యక్షులు నోటీసులు జారీచేయడం పొరపాటుకు విదితమే-

ఆజంజాహిమిల్లు కార్మిక సంఘ అధ్యక్ష ఎన్నికలో ఐ-ఎన్-టి-యు-సి తరఫున శ్రీ కె. సుదర్శన్ నిలబడగా స్థానిక కాంగ్రెసు ప్రముఖుడు శ్రీచంద్రమౌళీశ్వరరావు పోటీనిలబడడం పోటీసు జారీచేయబడినవారు ఆయనను బలపరచడం జరిగింది- ఈలోగా ఐ-ఎన్-టి-యు-సి- ఫిర్యాదు చేయగా ప్రదేశ్ కాంగ్రెసు కలుగజేసుకొని ఐ-ఎన్-టి-యు-సి-అధికార అభ్యర్థికి పోటీగా కాంగ్రెసువాది ఎవరూనిలబడరాదనే ఐ-ఐ-సి-సి-ఉత్తర్వువికారంపోటీసుండి విరమించుకోవలసిందిగా శ్రీచంద్రమౌళీశ్వరరావుకోరింది- కాని శ్రీ చంద్రమౌళీశ్వరరావు పోటీనుండి విరమించుకొనలేదు-అయినను కొందరుకాంగ్రెస్ వాదులు వలపరిచారు— అందువలన శ్రీ చంద్రమౌళీశ్వరరావుకాంగ్రెసు ప్రాథమిక సభ్యత్వంనుండి సస్పెండు చేస్తూ పి.సి-సి- యితరులకు నోటీసులు జారీచేసింది.

శ్రీహయగ్రీవాచారి ఈ నోటీసుల్ని విస్తాపించింది పి-సి-సి- అధ్యక్షులు తీసుకొన్న ఈచర్య చాల తొందరపాటుతో కూడినదని అట్టిచర్యను సైకొనేముందు పి-సి-సి- అధ్యక్షులు స్థానిక పరిస్థితిపై దర్యాప్తు చేయించి వుండవలసిందని పేర్కొన్నారు- ప్రదేశ్ కాంగ్రెసు విధాన కార్యదర్శి శ్రీ వీరేంద్ర పాటిల్ వరంగల్ వచ్చినప్పుడు ఈ పరిస్థితిపై దర్యాప్తు చేయవలసిందిగా ఆయనను కోరినా, దానికాయన నడ్డుతిండలేదని శ్రీ హయగ్రీవాచారి అన్నారు-

ఈవివాదం యొక్క పర్యవసానాన్ని వివరిస్తూ యిది ఇరువురు కాంగ్రెసు వాదుల మధ్య పోటీ అనీ, ఐ.ఎన్.టి.యు.సి. రంగంలోనికి తీసుకొనిరావడం అర్థరహితమని శ్రీ హయగ్రీవాచారి అన్నారు-వరంగల్ లో ఐ. ఎన్. టి. యు. సి. శాఖలేదు. అందువలన రాష్ట్ర ఐ. ఎన్. టి. యు. సి. అధ్యక్షుడు శ్రీ టి. అంజయ్య వ్యక్తిగత హోదాలో శ్రీ సుదర్శన్‌ను బలపరిచినా ఆతడు ఐ. ఎన్. టి. యు. సి. అభ్యర్థిగా తీసుకోబడరాదు. ఆజాంజాహిమిల్లు కాంగ్రెసు కార్యకర్తలతో సంప్రతించిస్థానిక కాంగ్రెసు కమిటీ ఒకఅభ్యర్థిని నిలపినప్పుడు శ్రీ అంజయ్య మరో అభ్యర్థిని నిలబడడంలో అర్థంలేదు. స్థానిక కాంగ్రెసు కమిటీతో సంప్రతించకుండా శ్రీ అంజయ్య వరంగల్‌లో ఈ వ్యవహారాలను నిర్వహించిన రీతి చాల అసంతృప్తికరంగా వుంది.

ఈ వ్యవహారాలను నడిపించేవారు వాస్తవ విషయాలను న్యూఢిల్లీలోని కాంగ్రెసు హైకమాండ్ ముందు పెట్టలేదని, ఈ నరికి హైకమాండ్‌కు నిరర్థకమైన సమాచారం చేరివుండ వచ్చునని, ఈ దృష్ట్యా పి. సి. సి. అధినేత తీసుకొన్న చర్య రద్దు చేయబడునని ఆశిస్తున్నట్లు శ్రీ హయగ్రీవాచారి అన్నారు.

వెనుకబడిన తరగతుల మహాసభ

ఏర్పాట్లకై శ్రీ బొజ్జం నర్సింహులు ఢిల్లీ ప్రయాణం

హైద్రాబాద్, ఆగస్టు 12

హైద్రాబాద్‌లో జరుగనున్న అఖిల భారత వెనుకబడిన తరగతుల ఫెడరేషన్ మహాసభ ఏర్పాట్లకు తుదిన్యాయం యివ్వడానికై హైద్రాబాద్ ప్రదేశ్ వెనుకబడిన తరగతులసంఘ అధ్యక్షుడు శ్రీ బొజ్జం నర్సింహులు ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. ఈ ఫెడరేషన్ అధ్యక్షుడైన కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్‌రావు దేశ్‌ముఖ్‌తో శ్రీ బొజ్జం నర్సింహులు చర్చలు జరుపుతారు. శ్రీ కె. కె. ముదిరాజ్ కూడ శ్రీ నర్సింహులు వెంట ఢిల్లీకి వెళ్ళారు.

గోరె, లిమాయే తరఫున వాదం

ముగ్గురు భారతీయ న్యాయవాదుల ఎన్నిక

నాగపూర్, ఆగస్టు 13

పాంతం జైలులో బంధింపబడిన భారత సోషలిస్టు నాయకులు శ్రీ ఎస్.జి.గోరె, ఎస్.వి. లిమాయేల విచారణ ఆగస్టు మూడో వారంలో పాంతంబులటరీ ట్రిబ్యునల్ ముందుకు వస్తుందని అభ్యర్థులు నాగపూర్ అడ్వకేటు శ్రీ పి, లోతో మరి యిద్దరు భారతీయ లాయర్లు వారితరఫున వాదిస్తారని తెలుస్తున్నది.

గోవాలో ప్రవేశించడానికి పోర్చుగీసు అధికారులు అనుమతించిన యితర లాయర్లు శ్రీ ఎస్.ఎస్. కావాలేకర్ (బొంబాయి) శ్రీ జి. వి. ఐవారె (నాసిక్.)

యిమ్తైహార్ వరంగల్ డిస్ట్రిక్టు కోర్టునుంచి

శ్రీ P. శ్రీరాములు B.Sc.B.L.

డిస్ట్రిక్టు జడ్జి వరంగల్

నెం 34/2 1955.

యిమ్. శేషగిరి పిటిషనర్

స్టేటు

దావా సక్సెషన్ సర్టిఫికేటు

యిందుమూలముగా తెలియపరుచుటయేమనగా ఎమ్. శేషగిరి సాకిహనుమకొండ తండ్రి లక్ష్మీరాజం డా॥ మే 1955 హన్మకొండలో చనిపోయినట్లు అతనికుమారుడు వారసుడనని యాపోర్టులో సక్సెషన్ సర్టిఫికేటుకు దరఖాస్తు ఇచ్చినాడు. మరియు చనిపోయినలక్ష్మీరాజం పెద్దకొమారుడుపిచ్చివాడని క్రిష్ణరాజు,చనిపోయిన లక్ష్మీరాజం భార్య, తప్పోషణలో ఉన్నట్టు తెలిపినారు. యీకోర్టు దీనివిచారణ కొరకు డా॥19-8-55నవాయిదావేసినట్టు అయినది. ఎవరికైన ఆక్షేపణలు ఉండిన తెలుపుకోవలెను. లేనియెడల పరపక్షమున తీర్పుకాబడును.

ఇది నానంతకము కోర్టుముద్రతో జారీచేయబడినది.

బి. పూర్ణయ్య

నూపరింటెండెంటు

నేటి రాత్రి నేటి రాత్రి

లిబర్టి సినిమా, హయిద్రాబాదు, ఫోన్ నెం॥ 5441.

ఇండియాలో చలనచిత్రరంగమునఅసమానమైన సంఘటన

సోవియట్ ఫిలిమ్స్ సమర్పించు

"ప్రధాని భారత్‌రత్న నెహ్రూ రష్యా పర్యటన"

15 రీల్సుల పూర్తి నిడివిచిత్రము హిందీ కామెంటరీతో

రేపు మ్యాటిని సా॥ 3-30 కం॥

143 వ సంయుక్త రోజు.

సారథి వారి

'రోజులు మారాయి'

[తెలుగు]

రహత్‌మహల్ హైద్రాబాదు

పండిట్ నెహ్రూ రష్యా పర్యటనరీల్సుకూడ చూపబడును

రేడియో

హైదరాబాదు

411.0 మీటర్లు (730 కిలోసై)

సోమవారం, ఆగస్టు 15

ఉ॥ 6-50 వందేమాతరం (ఎ. ఠ), సుప్రభాతం (ఠ), 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తెలుగున వా, 7-15 రెడ్‌ఫోర్టు (ఢిల్లీ)లో భారతప్రధాని పతాకావిష్కరణ మహోత్సవ ప్రత్యక్ష సమీక్ష (హిందీ) (ఢిల్లీనుండిరిలే) 8-10 ఆం.వా; 8-15 హిం-వా; 8-30 తెం గారీతాయి: ఖయాల్ 9-00 *వ్రసారసమాప్తి.

మ॥ 12-30* తెంగారీ తాయి: ఖయాల్ 12-50 మ-వా; 1-00 తం త్రకారి (ఠ), 1-10 జాతీయగీతాలు (ఠ), 1-50 తె-వా; 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5-30* గీతావళి: పి. విశ్వనాథం 5-45 వి.ఎస్. రాజయ్యంగార్ (ఠ). 6-00 కె. ఆర్. చెల్లంచక్రవర్తి 6-30 వాద్యసంగీతం (ఠ), 6-40 స్థానిక వర్తకటిప్పలు, 6-45 గ్రామసీమవారికరణ కార్యక్రమం: దాశరథి పి. నారాయణరెడ్డి 7-00 తెలుగు; 7-15 గ్రామ సీమ నివారి (రెండవభాగము) కళా తపస్విని (ఆనాటిపాట విజయవాడనుండి రిలే) 7-45క-వా; 8-00 స్వాతంత్ర్య దినోత్సవ సందేశం 8-15 ఆకాశవాణిలో క్రోకలఉత్తరాలకు జవాబులు 8-20 వీరసోపానము రూపక కార్యక్రమము రచన: పి. ఎస్. ఆర్. ఆంజనేయశాస్త్రి 8-50 తెం గారీ తాయి: ఖయాల్ 9-00 ఆం-వా; 9-15 ఉ.వా; 9-30 నయాభారత్ రూపక కార్యక్రమము (హిందీ) 10-00 తెంగారీతాయి: ఖయాల్ 10-30 జన గణమన ప్రసారసమాప్తి.

వాడపల్లి వ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్య గారి వెంకటేశం కమీషన్ ఏజంటు (కల్దారురేట్లు)

హైదరాబాద్ 13-8-1955

120 శేర్ల కల్లా ఒక్కంటికి	
[illegible]	200-0-0 225-0-0
[illegible]	26-8-0 30-0-0
నాటుబియ్యం	38-0-0 40-0-0
నెంబర్లు	41-10-0 43-0-0
పాంబర్లు	45-0-0 50-0-0
సూకలు	24-0-0 29-0-0
గొట్టెబియ్యం	33-0-0 34-0-0
కందులు పెద్దవి	34-8-0 35-11 0
కందులు చిన్నవి	31-0-0 3.-6-0
మినుములు	35 0-0 38-2-0
లంకలు	24-8-0 25-0 0
పెసలు	26-0-0 28-8-0
ఉలవలు	19-0-0 20-10-0
నెల్లం	26-0 0 30-0-0
నెల్లజొన్నలు	22-8-0 25-0-0
మిరపకాయలు	90-0 0 120-0-0
ఉల్లిగడ్డ కొత్తది	14-8-0 15-12-0
చింతపండు	25-0-0 29-0-0
తనుములు	29-0-0 29-8-0
నెల్లనువ్వులు	60-0-0 70-0-0
ఇలాతివలుకులు చిన్నది (నం.18)	41-0-0
బోధనశక్కరి (నం॥ 1 కి)	88-8-0
ఆముదాలు	31-14-0 32-0-0
పెద్దకందిపప్పు	45 0-0 46-0-0
చిన్న కందిపప్పు	40-0-0 41-0-0
శనగపప్పు	34-0-0 37-0-0
పెసరపప్పు	40-0-0 42-0-0
మినుపప్పు	50-0-0 55-0-0
లంకపిండి	33-0-0 34-0-0
ఉప్పుపలుకు	40-0-0 41-0-0
16 శేర్ల మణుగు	
ధనియాలు	10-8-0 12-0-0
వోము	6-8-0 7-0-0
12 శేర్ల మణుగు	
అల్లం	5-0-0 5-8-0
యెల్లిగడ్డ	2-4-0 3 12-0
వల్కుయాసె	11-8-0
40 శేర్ల మణుగు	
పెయ్యి	100-0-0 120-0-0

వెండి బంగారు ధరలు

నడుపల్లి రాఘవులుగారి చంద్రయ్యగారి దుకాణం సిద్దంబజారు- హైద. టెలిఫోన్ నం. 4890

హైదరాబాద్, ఆగస్టు 13

బంగారము- (మూస)	1 తు॥	94-0-0
ఆభరణపు-	1 తు॥	94-4-0
నవరత్న-		60-12-0
వెండి-	100 తు॥కు	161-8-0
"	1 తు॥	1-10-0

అనులోక్ రాం పద్మావతీల వివాహం

హయిద్రాబాద్, ఆగస్టు 12

అఖిల హయిద్రాబాద్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి అనులోక్ రాంకు డాక్టర్ పద్మావతి శాస్త్రికి నిన్న సాయింత్రం రాజా ప్రతాపగిర్జీకోఠీలో అతిసైభవంగా వివాహం జరిగింది. దీనికి పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ కె. వి. నరసింగరావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీవైద్య, న్యాయమూర్తి శ్రీపి. జగన్మోహనరెడ్డి, న్యాయశాఖా కార్యదర్శి గాడ్సే, రెవిన్యూబోర్డు సభ్యుడు శ్రీ వి. రామచంద్రరావు, శ్రీ ఎస్. వెన్నారెడ్డి ఎంపి., విద్యాశాఖా కార్యదర్శి శ్రీ ఎల్.ఎన్. గుప్త, శ్రీమతి శ్రీమలతాగుప్త, డా॥ శ్రీపతి ఛటోపాధ్యాయ ప్రభృత అధికార అనధికార ప్రముఖులు హాజరైనారు.

వధూవరులు లిరుపురూయింతకుముందే ప్రత్యేక వివాహాలచట్టంక్రింద నికింద్రాబాద్‌లో రిజిస్ట్రార్ ముందు వివాహంచేసుకొన్నారు. నిన్న సాయింత్రం వివాహమహోత్సవం తిరిగి జరిగింది. రిజిస్ట్రార్ ప్రతినిధివివాహ ప్రమాణాన్ని చదువగా దంపతులు దానిని తిరిగి చెప్పారు. ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులు, డాక్టర్లు ఇతర మిత్రులు దంపతులకు పూలమాలలువేశారు.

స్పీకర్ శ్రీవైద్య దంపతుల్ని అభినందిస్తూ పార్లమెంటు హిందూకోడ్ బిల్లును ఆమోదించినతరువాత ప్రత్యేక వివాహాలచట్టంక్రింద వివాహం అనవసరమన్నారు.

దంపతులకు అనేక బహుమానాలు, సందేశాలు చేరినవి.

మెడక్ మేజిస్ట్రేట్ శ్రీనారాయణలాల్ అతిథుల్ని ఆహ్వానించారు.

శ్రీ అనులోక్ రాం బారిష్టర్, శ్రీ కిషన్‌కుమారుడు.

కార్పొరేషన్‌కు 2 న్నర లక్షల వృత్తిపన్ను బాకీ

1913 నుండి 1948 వరకు లెక్క

హైదరాబాద్, ఆగస్టు 12

ఈ నేల హయిద్రాబాదు కార్పొరేషన్ సమావేశంలో శ్రీ ఎస్. వెంకటస్వామిప్రశ్నకు సమాధానంగా 1913 నుండి 1948 వరకు వృత్తిపన్ను బకాయిలెత్తం రు. 249095 లు అని తెలుపబడింది. 1955 లోగా యీ బకాయిదారులకు కృషి చేయాలని అభ్యర్థింపబడింది.

వినోదపుపన్నుండి సాయుధ బలాలకు మినహాయింపు ఇవ్వాలన్న స్థాయీసంఘ సూచన త్రోసిపుచ్చబడింది. మునిసిపల్‌కు మేజస్ట్రేట్‌గా నియమింపబడిన శ్రీ ఎస్. భోజరాజ్ రాజీనామాలుచ్చిన పదవులకు- అఖిలభారత లోకల్ బాడీల ఫెడరేషన్‌కు హయిద్రాబాదు ప్రతినిధి, ఫెడరేషన్ కార్యవర్గసభ్యత్వం-వరుసన శ్రీశ్యామరావు, వి- రాంచేవ్ గార్లు నేడు నామినేట్ చేయబడ్డారు.

(ఎ- ఎస్- ఎస్)

ఇరువర్గాల మధ్య కొట్లాట

ఇరువురిమరణం, ఆరుగురికి గాయాలు

కలకత్తా, ఆగస్టు 13

భూమిని దున్నడం విషయంలో రెండువర్గాలమధ్య నిన్న హౌరాలో జరిగిన కొట్లాటలో ఇరువురు చనిపోయారు. మరి ఆరుగురికి గాయాలుతగిలినవి.

పోలీసులు ఈ సందర్భంలో ఆరుగురిని అరెస్టుచేశారు.

వరదబాధితులకు జర్మన్ మందులు

బెర్లిన్, ఆగస్టు 12

వరదబాధితులకు సహాయంచేయాలని భారతప్రధాని శ్రీ నెహ్రూచేసిన విజ్ఞప్తిననుసరించి మందులు తదితర అత్యవసర వస్తువుల్ని ఇండియాకు పంపించాలని తూర్పు జర్మనీమంత్రి వర్గం నిర్ణయించింది.

మద్రాసు వైద్య కళాశాలకు అపురూప వైద్య గ్రంథాలు

అమెరికన్ డాక్టరు బహూకరణ

మద్రాస్, ఆగస్టు 12

ప్రఖ్యాతఅమెరికన్ శస్త్రవైద్యుడు డాక్టర్ వాల్టర్ ఫ్రీమన్ మద్రాసు వైద్య కళాశాల గ్రంథాలయానికి 88 అపురూప గ్రంథాలను బహూకరించారు. మద్రాసు వైద్యకళాశాల గ్రంథాలయం ప్రారంభించి ఇప్పటికి 120 ఏళ్ళయింది. ఈ గ్రంథాలయంలో 22,000కు పైగా గ్రంథాలున్నాయి.

ఈ 88 గ్రంథాలు వాషింగ్టన్‌లోని "అమెరికా గ్రంథ నిధి సంస్థ" వారి ద్వారా మద్రాసు వైద్య కళాశాలకు సంబంధమున్నాయి. ఈ గ్రంథాలను డాక్టర్ ఫ్రీమన్‌తరపున మద్రాసులోని అమెరికా సమాచార కార్యాలయపు పబ్లిక్ ఎఫైర్స్ ఆఫీసర్ పాల్ షెర్బర్టు అందజేస్తారు. ఆగస్టు 11 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు మద్రాసు వైద్యకళాశాల గ్రంథాలయం హాలులో వీటిని అందజేయడం జరిగింది.

సెంట్ ఎలిజబెత్ ఆసుపత్రిలోను, వాల్టర్ రీడ్ ఆసుపత్రిలోను, మౌంట్ ఆల్టో ఆసుపత్రిలోను నాడీ శాస్త్రానికి సంబంధించిన సలహాదారుగా డాక్టర్ ఫ్రీమన్ పనిచేస్తున్నారు. న్యూయార్క్‌లోని మరికొంత ఆసుపత్రులలోను కూడా ఉద్యోగిగా పనిచేస్తున్నారు. అనేక వైద్య సంఘాలలో సభ్యుడాయన. "నాడీరోగలక్షణ శాస్త్రం" (న్యూరో పెథాలజీ), "మనస్సంబంధమైన శస్త్ర చికిత్స శాస్త్రం" (సైకో సర్జరీ) అనే గ్రంథాలను ఆయన రచించారు. శాస్త్ర విజ్ఞాన సంబంధమైన అనేక పత్రికలకు ఆయన వ్యాసాలు వ్రాశారు.

డాక్టర్ ఫ్రీమన్, యేల్ విశ్వకళా పరిషత్తు పట్టభద్రుడు. 1920 లో పెన్సిల్వేనియా విశ్వకళా పరిషత్తునుంచి ఎమ్. డి. డిగ్రీని పొందారు ఆతర్వాత జార్జిటౌన్ విశ్వకళా పరిషత్తు వద్దనుంచి ఎమ్, ఎస్. డిగ్రీని, పిహెచ్. డి- డిగ్రీని పొందారు. ఆయన కొంతకాలంపాటు జార్జి వాషింగ్‌టన్ విశ్వకళాపరిషత్తులో నాడీ శాస్త్రాచార్యుడుగానూ, సెంట్ ఎలిజబెత్ ఆసుపత్రి యొక్క పరిశోధనాలయాలకు డైరెక్టరుగానుపనిచేశారు.

దక్షిణదేశ భాషను నేర్వాలి

హిందీ మాతృభాషగాగలవారికి రాష్ట్రపతి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఆగస్టు 12

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ కేంద్ర విద్యాశాఖ ఏర్పాటుచేసిన హిందీప్రదర్శనానికి ప్రారంభోత్సవము చేస్తూ హిందీ మాతృభాషగాకలవారు అధికం గా ప్రాంతీయ భాషలు- ముఖ్యంగా దక్షిణదేశభాషలు- నేర్చుకోవాలని విజ్ఞప్తిచేశారు.

ఇతరుల భాషను నేర్వడంలోగల భారాన్ని భారతదేశంలోని సభలంతా పంచుకోవాలని రాష్ట్రపతి అన్నారు.

హనుమాన్ వ్యాయామశాల

హైద్రాబాద్, ఆగస్టు 12

ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఆగస్టు 14వ తేదీ సాయింత్రం 5 గంటలకు సుల్తాన్ బజారులోని 'హనుమాన్ 'వ్యాయామశాల' బహిరంగ థియేటర్‌కు కంకుస్థాపన చేస్తారు.

శాసనసభా స్పీకర్ శ్రీ వైద్య ఆగస్టు 15వ తేదీ ఉదయం 7-30 గంటలకు స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంలో వ్యాయామశాలవద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.

సైకిల్, వాలీబాల్ పోటీలు

హైద్రాబాద్, ఆగస్టు 12

ఇండియాలో జరుగనున్న అంతర్జాతీయ 100 మైళ్ళ సైకిల్ చాంపియన్‌షిప్ పోటీ అంతర్జాతీయప్రాతిపదికపై జరుగునని నిర్వాహకుడు శ్రీ ఎస్. ఎం. జీలనీ తెలిపారు ప్రకటించారు. పోటీదారులు 4 ఆయారాష్ట్ర సంఘాలకు తమపేర్లు పంపించారు. నవంబరు 30 లోగా పేర్లుపంపిస్తే ఇండియాజట్టు ఏర్పాటు చేయబడుతుంది.

హైద్రాబాద్ కేంద్ర వాలీబాల్ సంఘానికి అనుబంధించబడిన హైద్రాబాద్ వాలీబాల్ క్లబ్ ఆగస్టు 21 న రాత్రి స్విమ్మింగ్ సమితి వాలీబాల్ కోర్టువద్ద ప్రారంభమగును. ఆ రోజు సాయింత్రం 4-45 కు ఆట ప్రారంభమగును.

ప్రాంతీయ భాష, హిందీల స్థానం

మంత్రి శ్రీ వినాయకరావు వివరణ

నుల్పర్గా, ఆగస్టు 12

ఆర్థికమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ హిందీ ప్రచార సభ స్థానిక శాఖ వార్షికోత్సవాల సందర్భంలో ప్రసంగిస్తూ అత్యధిక సంఖ్యాకులు హిందీని జాతీయ భాషగా నిర్ణయించినప్పుడు ఆ నిర్ణయాన్ని విమర్శించడం సరికాదని అన్నారు.

మాతృభాష ఉన్నత పాఠశాల తరగతులకు బోధనాభాషగా వున్నందున ప్రాంతీయ భాషకు పూర్తిప్రాముఖ్యం యివ్వబడిందని శ్రీ వినాయకరావు అన్నారు. కళాశాలలలో మాత్రం తాత్కాలికంగా ఇంగ్లీషు బోధనాభాషగా నిలుపబడింది. ఇది విద్యార్థులకు కొన్ని సమస్యల్ని సృష్టించినది. కొందరు విద్యావేత్తలు కళాశాలలో ఇంగ్లీషు బోధనాభాషగా తీసుకోవాలని కోరుతున్నారని ఆయనన్నారు.

900 రకాల అణు రియాక్టర్లు

జెనీవాలో అమెరికా శాస్త్రజ్ఞుని ప్రకటన

జెనీవా, ఆగస్టు 13

అణుశక్తి రియాక్టర్‌ను నిర్మించుకొనగోరు దేశాలకు తమ రియాక్టర్ డిజైను ఎన్నుకోవడానికిగాను 900 విధాల డిజైనులున్నవని ఒక అమెరికా శాస్త్రవేత్త నేడు జెనీవాలోని అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సమావేశంలో ప్రకటించారు.

ఏదో ఒక రియాక్టర్‌ను అభివృద్ధి కరచడం చాల ఖర్చుతో కూడుకొని వుండునని ముదిపరుకులు అందుబాటులో వుండటంపై డిజైను ఎన్నిక ఆధారపడివుంటుందని ఆతడన్నాడు.

కొత్తరకం రియాక్టర్ డిజైనులు రెండింటిని ఇటీవల అమెరికా తయారు చేసింది.

రష్యాలో అణుశక్తి కేంద్రాలు

1960నాటికి అనేకం ఏర్పడగలవని శాస్త్రజ్ఞుల వివరణ

జెనీవా, ఆగస్టు 12

1960లోగా సోవియట్ రష్యా అనేక వేల కిలోవాట్ల శక్తిని ఉత్పత్తి చేసే అనేక అణుశక్తి కేంద్రాలను కలిగివుంటుందని జెనీవా శాస్త్రవేత్తల సమావేశానికి వచ్చిన సోవియట్ ప్రతినిధి వర్గం ఎ. ఎఫ్. పి. విలేఖరికి నేడు తెలియజేసింది.

సోవియట్ ప్రతినిధివర్గ నాయకుడైన మాస్కో భౌతికశాస్త్ర పరిశోధనాలయాధికారి ఎం. స్కోబెల్టజీల్, మాస్కో అణుశక్తి స్టేషన్ అధినేత ఎం. బ్లాఖంటిన్ సోవియట్ అణుపరిశోధన అభివృద్ధులపై అనేక ప్రశ్నలకు జవాబులిచ్చారు.

సోవియట్ యూనియన్‌లోని వివిధ భాగాలలో యూరేనియం లోహం వున్నదని 20 రకాల యూరేనియం జెనీవాలోని తమ ప్రదర్శనంలోనే ప్రదేశపెట్టబడిందని వారన్నారు.

ఆంధ్ర రాష్ట్రంలో స్వాతంత్ర్యోత్సవం

కర్నూలు, ఆగస్టు 13

1955 ఆగస్టు 15 న స్వాతంత్ర్య దినోత్సవం జరుపబడుతుంది. ఆరోజు యిదివరకే సెలవుగా ప్రకటింపబడింది.

కర్నూలులో యీ మహోత్సవంలో ఇండియా అధ్యక్షుడు పాల్గొంటారు. ఆరోజు వుదయం 8 గం. పెరేడులో ఆయన వందన స్వీకారం చేస్తారు.

జిల్లాల ముఖ్యపట్టణాలలో కలక్టర్లు పతాకాలను యెగురవేస్తారు.

ఆ రోజున ప్రజలు భారత జాతీయ పతాకము పినియోగించడంపై యేమీ నిషేధాలు వుండవు. ఉత్సవానంతరం పతాకాలు యెగురుతూ వుండకుండా వాటిని తీసివేయాలి. ప్రత్యేకమైన దీపాలంకరణలు వుండవు.

హైకోర్టుకు బాబూరావు అపీలు

నెహ్రూ హత్యా ప్రయత్నం కేసు

నాగపూర్, ఆగస్టు 12

మార్చి 12వ తేదీన ప్రధాని నెహ్రూ నాగపూర్ వెళ్ళినప్పుడు ఆయనహత్యకు ప్రయత్నించినట్లు నేరం మోపబడిన కత జూలై 28 వ తేదీన సెషన్స్‌జడ్జి శ్రీ కె. ఎల్. పాండేచే ఆరు సంవత్సరాలు కఠినశిక్షవిధించబడిన 33 ఏళ్లం రిక్షావాలా బాబూరావు లక్ష్మణ్ హైకోర్టుకు అపీలుచేసుకొన్నాడు.

ప్రస్తుతం బాబూరావు నాగపూర్ సెంట్రల్ జైలులో శిక్షను అనుభవిస్తున్నాడు.

పశ్చిమ టిబెట్‌లో ఇండియా వ్యాపార ప్రతినిధి

గార్డెక్‌లో రెసిడెన్సీ నిర్మాణానికి ప్రభుత్వ నిర్ణయం

షిల్లాంగ్, ఆగస్టు 13

పశ్చిమ టిబెట్‌లోని గార్డెక్‌వద్ద అక్కడి భారతవ్యాపార ప్రతినిధికి ఒక రెసిడెన్సీని భారతప్రభుత్వం త్వరలో నిర్మిస్తుంది.

టిబెట్, సిక్కిం భూటాన్ ల లోని భారత రాజకీయోద్యోగి శ్రీ అన్. బి. పంత్ విలేఖరులతో మాట్లాడుచు ఈ సంవత్సరాంతంలోగా గార్డెక్‌లోని రెసిడెన్సీ నిర్మాణం పూర్తి అవుతుందని చెప్పారు.

ఇండియా టిబెట్ల మధ్య పరిట్ విధానం

ప్రయాణీకులకు నిబంధనలు

కాలిపాంగ్, ఆగస్టు 13

ఇండియా టిబెట్లమధ్య పర్మిట్ విధానం యిటీవల తిరిగి ప్రవేశపెట్టబడింది.

టిబెట్, భూటాన్, సిక్కిం ల భారత రాజకీయ అధికారి కథనంప్రకారం ఏయే దేశాలనుండి ప్రయాణీకులు వెళ్ళాలో ఆయా దేశాలనుండి ఈ పర్మిట్లు జారీచేయబడాలి. ఈవిధానంక్రింద ప్రయాణీకులు వెళ్ళేదేశం నుండి ఎట్టివీసా అవసరంలేదు.

కర్నాటక సాహిత్యమందిర అధ్యక్షుడు శ్రీ కె.కె. ప్రాణేశాచారి మందిరంవద్ద ఆగస్టు 15 వ తేదీ ఉదయం 7-15 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.



4 వ సంయుక్త వారము

ఒ. పి. ఫిలిమ్స్ వారి

"లగన్"

తా॥ నళిని జైవంత్, సజ్జన్, షమ్మి, రంధీర్, బేబినాజ్.

రాయల్ హైద్రాబాద్.

నేడు 3 ఆటలు:- 3-30, 6-30, 9-30 గం॥

సిల్వర్ స్క్రీన్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి

అరుణ ఫిలిమ్స్ వారి

అంత-ఇంతే

దర్శకత్వం:- ఆర్. యం. కృష్ణన్. సంగీతము:- రామనాథ్.

తారాగణం: శివాజిగణేశన్, లలిత, పద్మిని, రాగిణి, బాలయ్య మొదలగు వారు.

అజంతా టాకీస్ క్లాక్‌టవర్, సికింద్రాబాదు.

ఆటల సమయములు:- 3-00; 6-00; 9-30; గం॥

నేటి నుండి; చౌదరి, వరంగల్ లో.

చమియా రిలీజ్,

6 వ సంయుక్త వారము

కృష్ణా పిక్చర్స్ వారి

విజయగౌరి

(తెలుగు)

తారలు: యన్.టి.రామారావు, రేలంగి, గుమ్మడి, లలిత, పద్మిని, రాగిణి.

దర్శకత్వం:- యోగానంద.

రాజేశ్వర్ - సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: సా॥ 2-30, 6-0, 9-30 గంటలు.

ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ రిలీజ్.

చిత్రపరిచయం

కన్యాదానం

ఇప్పుడు, హైద్రాబాద్ సాగర్, సికింద్రాబాద్ చిత్రాలలో అశేష ప్రజానీకాన్ని ఆకర్షిస్తున్న విఠల్ ప్రొడక్షన్స్ వారి "కన్యాదానం" (తెలుగు) సినీ ప్రేక్షకులను సంతృప్తిపరచగలచిత్రం. అనేక వివాహాలకు కారణమైన ఒక "పెళ్ళిళ్ళ పేరయ్య" కథపై ఆధారపడియున్న ఈచిత్రం రసవత్తరంగా చిత్రింపబడింది-! ఆ పెళ్ళిళ్ళ పేరయ్యకు వధువుల అందచందాలతో నిమిత్తంలేదు. కేవలం గుణాన్నే ప్రధానంగా ఎంచాడు-

జానకి, సి- ఎస్- ఆర్- కాంతారావు, దొరస్వామి, కంచి నరసింహారావు, బాలసరస్వతి, చంద్రకళ, హేమలత నటించిన ఈచిత్రంలో ప్రఖ్యాత నర్తకి పద్మశ్రీ హీరాలాల్ నృత్యాలు వున్నవి-

ఈచిత్రపు ప్రదర్శన హక్కులు రాష్ట్రంలో మంగపిక్చర్స్. సికింద్రాబాదువారికి చెందియున్నవి-

మనీంజీ

ఫిల్మ్స్థాన్ వారి "మనీంజీ" (హిందీ) హయిద్రాబాద్ అశోక టాకీసులో మూడోవారం ప్రదర్శించబడుతూ యిప్పటికే అద్భుతమైనచిత్రమని పాఠకుల నందుకొంటున్నది.

ఒకప్రఖ్యాత ద్రోపిడిదొంగయొక్క విజయ, పరాజయాలను చిత్రించే ఈ చిత్రం కేరాలవలన లాభపడటం దుర్లభమని నిరూపిస్తుంది.

దేవానంద్, నళినీజయవంత్, నిరూపరాయ్, ప్రాణ్, అమిత మున్నగు వారు పోటీచేసిన ఈచిత్రానికి బర్మన్ సంగీతాన్ని కూర్చారు.

హౌస్ నెం. 44

నవకేతన్‌వారి "హౌస్ నెం. 44" (హిందీ) హయిద్రాబాద్ ప్యాలస్‌లోను, సికింద్రాబాద్ ప్యారడైజులోను జయప్రదంగా నడుస్తున్నట్లు ప్రేక్షకులకుబట్టి తెలుస్తున్నది.

ఇరువురు అనాథలు అందమైన యువతీ యువకులై దోపిడీదారుల అత్యాచారాలను తప్పించుకొని నమ్మింటిలో నక్రమ జీవితాన్నికొనసాగించే గానము చిత్రించే ఈచిత్రంలో దేవానంద్, కల్పనాకార్తిక్, కె.ఎన్. సింగ్ కుంకుం, కమ్మో మున్నగువారు నటించారు.

రాష్ట్రంలో ప్రదర్శనహక్కులను సికింద్రాబాద్ రషీద్ మెహతా అండ్ కంపెనీవారిది.

కుందన్

మినర్వా మూవీస్ యొక్క మోహన్ మోడీల "కుందన్" (హిందీ) విక్టర్ హ్యూగో వ్రాసిన ప్రఖ్యాత గ్రంథం "లెస్ మిజరబుల్" ఆధారంగా నిర్మించబడినది. ఇది హయిద్రాబాద్ జమ్రుద్, కపుల్ టాకీసులలోను, సికింద్రాబాద్ మనోహర్‌లోను సికింద్రాబాద్ పిక్చర్ సర్క్యూట్ ద్వారా విడుదలై ప్రేక్షకుల్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నది.

మోహన్ మోడీ డైరెక్టుచేసిన ఈ చిత్రంలో అశోక, నిమ్మి, ఉల్లాస్, రూప్‌మాల, బేబీనాజ్ మున్నగువారు నటించారు.

శ్రీమతి షిరీన్ ఎం. ఓరుయిన్ సంపాదకత్వంలో "పీక్లీ పిక్టోరియల్" అనే మాతన వారపత్రిక ఆగస్టు 14 నుండి వెలువడుతుంది.

విద్యాశాఖ సూపరింటెండెంటు సయ్యద్ మహ్మద్ షఫీ పబ్లిక్ ఇన్స్ట్రక్షన్ శాశ్వతిక అసిస్టెంటు డైరెక్టర్‌గా నియమించబడినారు.

చచ్చిబ్రతికిన శ్రీ

కొల్లాపూర్, ఆగస్టు 12

చనిపోయినట్లు భావించబడిన ఒక వృద్ధ శ్రీకి కడసారి స్నానం చేయించగా తిరిగి ప్రాణమొచ్చిన సంఘటన తిక్కపుల్లి గ్రామంలో జరిగినట్లు తెలిసింది.

ఆమె బంధువులు చేసే నీళ్ళు పోస్తుండగా చేతులు కదిపిన ఆ వృద్ధ శ్రీ స్నానానంతరం మాట్లాడింది కూడ. (జి-4)

పి. సి. సి. కార్యవర్గ సమావేశం

ఆగస్టు 18న జరుగుతుందని ప్రకటన

హైద్రాబాద్, ఆగస్టు 13

సంస్థాగత విషయాలను చర్చించడానికై ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం ఆగస్టు 18వ తేదీన సమావేశమగునని అధ్యక్షులు శ్రీ జె. వి. నర్సింగరావుగారు నేడు పత్రికల వారికి తెలిపారు.

శ్రీ నరసింగరావుగారు స్వాతంత్ర్య దినోత్సవంలో కాంగ్రెస్ కార్యాలయానికిగాను ఒక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడానికై రేపు రాత్రి జయలు దేరి వెళ్లుంటల్లి వెడుతున్నారు. కాంగ్రెసు కార్యాలయాలకు స్వంత భవనాలలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుచున్నవని తెలుస్తున్నది. ప్రజా విరాళాలతో అతి త్వరం జిల్లా కేంద్రాలలోనైనా స్వంత భవనాలను ఏర్పాటు చేయాలని సంకల్పించబడుతున్నది.

యువకులకు సాంకేతిక శిక్షణ

హయిద్రాబాద్ మల్లేపల్లిలైన్స్‌లోనున్న సెంట్రల్ క్రాఫ్ట్స్ ఇన్స్టిట్యూట్‌లో ఈక్రింది వృత్తులలో సాంకేతిక, వృత్తి విద్యాశిక్షణ పొందుటకు అవకాశములు కల్పించబడినవి. స్థానికులయిన అభ్యర్థులు దరఖాస్తులు సంపవచ్చును.

1. ఎలక్ట్రోప్లేటింగ్, 2. వడ్రంగం, 3. మోల్డింగ్, 4. తాపీ పని, 5. షీట్ మెటల్ వర్క్స్, 6. కమ్మర పని, 7. తోళ్ళ పని, 8. ప్రత్యేక మరియు సాధారణ నేత పని.

వయస్సు:— 18-25 సంవత్సరముల మధ్య ఉండవలెను.

విద్య:— 3 వ ఫారం, అంతకంటె పైచదువు ఉండవలెను.

గమనిక:— అభ్యర్థులకు తెలుగు, మరాఠీ, కన్నడ ప్రాంతీయ భాషలలో ఏదైనా ఒకదానిలో చదువను, వ్రాయను వచ్చియుండవలెను.

శిక్షణకాలం:— రెండు (2) సంవత్సరములు.

స్టయిపెండులు:— అర్హతగల అభ్యర్థులకు బర్సరీ లివ్వబడుతాయి.

నిమ్నజాతులు, కొండజాతులకు చెందిన అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది హయిద్రాబాదు రాష్ట్రములో 15సంవత్సరములకు పైగా నివసించియుండి, పై శిక్షణ సౌకర్యాలు పొందగోరు అభ్యర్థులు ఉచితంగా నిర్ణీత దరఖాస్తు ఫారాలను 1955 ఆగస్టు 13 నుంచి 19 వ తేదీవరకు సైఫాబాదులోని రీసెటిల్మెంటు అండ్ ఎంప్లాయిమెంటు యొక్క రీజనల్ డైరెక్టొరేట్ నుంచి పొందవచ్చును. 1955 ఆగస్టు 19 వ తేదీ దాటిన తరువాత దరఖాస్తులు యేవీ స్వీకరించబడవు.

సకాలములో దరఖాస్తులు దాఖలుచేసిన అభ్యర్థులందరూ 1955 ఆగస్టు 22 వ తేదీ ఉదయం 10 న్నర గంటలకు సైఫాబాదులోని రీసెటిల్మెంటు అండ్ ఎంప్లాయిమెంటు యొక్క రీజనల్ డైరెక్టరేట్‌కు రావలెను. వారికి ప్రయాణ ఖర్చులు ఏవీ కూడా ఇవ్వబడవు.

పాకిస్తాన్ క్రొత్త మంత్రివర్గం

పోర్టు ఫోలియోల విభజన

కరాచీ ఆగస్టు 12

పాకిస్తాన్ నూతన మంత్రివర్గం మధ్య శాఖాపరంగా పోర్టుఫోలియోల పంపకం జరిగింది.

నూతన ప్రధాని చౌదరి మహ్మదలీ రక్షణ, విదేశాంగ వ్యవహారాలు, కామన్‌వెల్త్ వ్యవహారాలు, ఆర్థిక వ్యవహారాల శాఖల్ని తన వద్ద అట్టే పెట్టుకొన్నారు.

యునైటెడ్ ఫ్రంటు నాయకుడైన వయోవృద్ధుడు ఎ. కె. ఫజ్లుల్‌హక్ గృహమంత్రిగాను, డా॥ ఖాన్ సాహెబ్ రవాణాల మంత్రిగాను వుంటారు. మిగిలినవారి పోర్టుఫోలియోలిలి.

హబీబ్ ఇబ్రహీం రహీంతుల్లా: వాణిజ్య పరిశ్రమలు.

సయ్యద్ ఆబిద్ హుసేన్: కాశ్మీర్ వ్యవహారాలు, విద్య.

కాజి సీతమార్ దత్: న్యాయ, ఆరోగ్యశాఖలు.

పీర్ అలీ మహ్మద్ రషీద్: సమాచార; బ్రాడ్‌కాస్టింగ్.

మహ్మద్ నూర్-ఉల్-హక్: కార్మిక పర్యాస, అల్పసంఖ్యాక వర్గాలు.

అబ్దుల్ లతీఫ్ బిశ్వాస్: ఆహార వ్యవసాయం.

సర్దార్ అమీర్ ఆజ్ ఖాన్: కాందిశీకుల పునరావాసం, పార్లమెంటరీ వ్యవహారాలు.

లుత్ఫుర్ రహమాన్‌ఖాన్: ఆర్థిక శాఖ.

మంత్రివర్గం విస్తరించబడిన వెంటనే ఈ శాఖలు పునర్విభజించబడుతాయి.

అమెరికా రాయబారి మరణం

బాంకాంగ్, ఆగస్టు 13

నేటి ఉదయం యిక్కడ జరిగిన ఆటోమోబైల్ ప్రమాదంలో థాయ్‌లాండ్‌లోని అమెరికా రాయబారి జాన్‌పీటిఫోయ్ అతని కుమారుడు చనిపోయారు. వీరు బాంకాంగ్‌నుండి హుయాహిన్‌కు వెడుతున్నారు. మృతదేహాలు తిరిగి బాంకాంగ్‌కు తీసుకొనబడినవి.

48 ఏండ్ల వయస్సుగల అమెరికా రాయబారి గత సంవత్సరం తూర్పుదేశపదవిలో నియమించబడినారు.

ఇండియా-అమెరికా రాజ్యాంగ చట్టాలు

ఉపన్యాస పాఠాలు

భారతజాతీయగ్రంథాలయానికి బహూకరణ

కలకత్తా, ఆగస్టు 12

అమెరికా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విలియమ్ డగ్లస్ తమ ఇటీవల కలకత్తా విశ్వకళా పరిషత్తులో ఇచ్చిన ఉపన్యాసాల స్వంత కాపీలు ఇరవై ఐదింటిని ఇండియా జాతీయ గ్రంథాలయానికి బహూకరించారు. "మార్షల్ నుంచి ముఖర్జీవరకు- అమెరికా, ఇండియా రాజ్యాంగ చట్ట పరిశీలన" అనే శీర్షికను ఇవ్వబడిన ఈ ఉపన్యాసాలలో అమెరికా, ఇండియా రాజ్యాంగ చట్టాల ముఖ్య లక్షణాలు చర్చించబడినాయి; ఈ రెండు రాజ్యాంగ చట్టాలకు పోలికలు, తేడాలు వివరించబడినాయి.

స్థానికవార్తలు

పబ్లిక్ వర్క్స్, కార్మిక శాఖామంత్రి డా॥ జి. ఎస్. మేల్కోటే నేడు బయలుదేరి గుల్బర్గాజిల్లా షాపూర్ వెడుతున్నారు తిరిగి సాయంత్రానికి అయన హైదరాబాద్ చేరుకొంటారు.

హైద్రాబాద్ (ద) ఛాంబర్ ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్ రాయబారంపై సింగరేణి కాలరీల సైడింగ్ చార్జీలను నాబుగువత్రాల చేగన్‌కు రు. 3 కు సెప్టెంబరు 1 నుండి తగ్గించడానికి రైల్వేబోర్డు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

"వతన్ డైలీ" పత్రికకు నేటి సాయంత్రం 6 గంటలకు బాంబాగ్ రోడ్‌లోని పత్రికకార్యాలయం వద్ద ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం చేస్తారు.

3 వ వారం.

రోమాంచకరఘట్టములు అద్భుతమైన సంగీతము గల గొప్ప వినోదకరమైన చిత్రం.

ఫిలిమ్‌స్థాన్ లిమిటెడ్ వారి

"మనీంజీ"

తా॥ నళిని జయవంత్, దేవానంద్, నిరుపరాయ్, ప్రాణ్, అమిత, యస్. యం. పూరి.

సంగీతము: యస్. డి. బర్మన్.

దర్శకత్వము: సుబోధ్ ముఖర్జీ.

అశోక్ హైద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Kcll (రేపు ప్రత్యేక మ్యాటినీ: 3-30 Kcll)

Trupix.

త్వరలో

మీ అభిమాన థియేటర్ల వెండితెరను అలంకరించును.

జీవితములో ఒకేపర్యాయమువచ్చు గొప్ప చలనచిత్రములలో ఇది ఒకటి!

తా॥ సావిత్రి, నాగేశ్వరావు: అమర్‌నాథ్, శ్రీరంజని, యస్. వి. రంగారావు, చెలం, రేలంగి.

దర్శకత్వం: సి. వి. రంగనాథ్‌దాస్.

ఆల్ ఇండియా ఫిల్మ్స్ కార్పొరేషన్ రిలీజ్.

శరత్ ప్రొడక్షన్స్ వారి

"ఊంచె హవేలి"

తా॥ నిరూపరాయ్, కర్ణదివాన్, లలితపవార్, భగవాన్, యశోదరకట్జు.

నిర్మాతదర్శకులు; ధీరుబాయ్ దేశాయ్.

సంగీతము. శివరాం.

మీ అభిమాన థియేటర్లలో త్వరలో విడుదల.

గిరిష్ చిత్రా రిలీజ్:

నేటి రాత్రి నేటి రాత్రి

పత్రికలు చేతను ప్రేక్షకుల చేతను పొగడబడినది.

ఐనా పిక్చర్స్ వారి

"గుజర"

(కుటుంబసమస్యల తీర్చుకొనుటకు ఈచిత్రము చూడండి)

తా॥ జబీన్, యస్. యమ్. యూసుఫ్, బేబినాజ్, రోమి,

మనోహర్ సికింద్రాబాదు.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Kcll

సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్,

నేటి రాత్రి నేటి రాత్రి

గొప్ప నటనా చాతుర్యముగల నటులతో కూడిన అత్యద్భుత చిత్రము.

విఠల్ ప్రొడక్షన్స్ వారి

"కన్యాదానం"

(తెలుగు)

తారలు; కాంతారావు, సి. యస్. ఆర్, రాజనాల, దొరస్వామి, కంచి నరసింహారావు, జానకి, బాలసరస్వతి, బి. రమాదేవి, చంద్రకళ, హేమలత.

చిత్రా సికింద్రాబాదు | సాగర్ హయిద్రాబాదు | మార్కండేయ వరంగల్

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-30 Kcll

హన్స పిక్చర్సు రిలీజ్,

రేపు ప్రత్యేక మ్యాటినీ: 2-30 Kcll

Edited, Printed and Published by N. Narotham Reddy, M.A., at the Golconda Press for Golconda Publications Ltd., Hyderabad.